01 page 25_01 page 25.qxd 24-05-2026 PM 10:56 Page 1

కర్నూలు | నంద్యాల వార్త

25 మే 2026 సోమవారం పేజీలు 4

బనగానపల్లెలో.. ఘనంగా మినీ మహానాడు

– పాల్గొన్న మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి

బనగానపల్లె, మే 24 ప్రభాతవార్త:

బనగానపల్లె నియోజకవర్గ స్థాయి మినీ మహానాడు 2026 కార్యక్రమం ఆదివారం బనగానపల్లె పట్టణంలోని జీఎస్ఎస్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర రహదారులు మరియు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బనగానపల్లె, సంజామల, కొలిమిగుండ్ల, అవుకు, కోవెలకుంట్ల మండలాల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు కార్యక్రమంలో

పాల్గొన్నారు. సభకు విచ్చేసిన పార్టీ నాయకులు, కార్యకర్తలను మంత్రి ఆప్యాయంగా పలకరించారు. అనంతరం నిర్వహించిన సభలో మంత్రి మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎదుర్కొన్న కష్టాలు, ఇబ్బందులను తెలుగు తమ్ముళ్ల సమక్షంలో స్మరించుకున్నారు. అలాగే ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన తర్వాత మంత్రిగా నియోజకవర్గ అభివృద్ధికి చేపడుతున్న పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

హెడ్ కానిస్టేబుల్..
ఓవర్ యాక్షన్..!

- ఏళ్లతరబడి రెండు చోట్ల డ్యూటీ
- పట్టణ పోలీస్ స్టేషన్ లో పెత్తనం
- ఎమ్మిగనూరు పోలీస్ స్టేషన్ పై ప్రత్యేక శ్రద్ధ
- అక్రమాలపై ఆ హెడ్ కానిస్టేబుల్ నిఘా ఏది..?
- జిల్లా యంత్రాంగమే స్పందించాలి

జిల్లా పరిధిలోని స్పెషల్ బ్రాంచ్ (ఎస్‌బీ) సిబ్బంది పనితీరుపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఏళ్ల తరబడి ఒకే పోస్టింగ్‌లో తిష్టవేసి అక్రమాలు, అన్యాయాలకు జీ హుజూర్ చెబుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. లా అండ్ ఆర్డర్ పోలీసులతో మిలాఖత్ అవుతూ దర్జాగా వాటాలు పంచుకుంటున్నారనే విమర్శలున్నాయి. అక్రమాల సంగతులు ఉన్నతాధికారులకు తెలియకుండా తప్పుడు రిపోర్టులు పంపిస్తున్నట్లు సమాచారం.

కర్నూలు సిటి, మే 24 ప్రభాతవార్త :

గతంలో కొత్త పోలీసు బాస్‌లు రావడం, విధి నిర్వహణలో నిక్కచ్చిగా ఉంటుండడంతో పలువురు సీఐలు, ఎస్ఐ లను విధుల నుంచి తోలగించడం జరిగింది. అలాగే ఎస్‌బీ సిబ్బంది పనితీరును పసిగడుతూ వారి కదలికలపై ప్రత్యేక నిఘా పెట్టినట్లు విశ్వసనీయంగా తెలిసింది.

2లో

జనం కోసం.. జపం..!

- సంక్షేమంపై కూటమి ఓవర్ కాన్ఫిడెన్స్
- పార్టీల శ్రేణుల్లో అసంతృప్తి
- పట్టు కోసం జనసేన పాకులాట
- అనుకూల పరిస్థితులపై వైసీపీ ఆశ..!

రాష్ట్ర రాజకీయాలు ఆసక్తిగా మారుతున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి అప్పుడే రెండేళ్లయింది. ఈ పరిస్థితుల్లో వైసీపీని గద్దించటానికి టీడీపీ, జనసేన, బీజేపీ కలిసి కూటమిగా ఏర్పడి చేసిన పోరాటం ప్రజల్లో మెప్పు పొందుతుందని ఆశించినా.. కూటమికి ఇంకా పూర్తిస్థాయి ఫలితాలు అందలేదనే చెప్పావి.

ఎమ్మిగనూరు క్రైం, మే 24 ప్రభాతవార్త :

2019 నుంచి 2024 వరకు అధికారంలో ఉన్న వైసీపీ నగదు బదిలీ ప్రక్రియతో జనం మనసు దోచుకున్నామని భావించి ఓవర్ కాన్ఫిడెన్స్ గా వ్యవహరించడంతో 2024 ఎన్నికల్లో బోల్తా కొట్టింది. ఆ ఐదేళ్లలో తనకు తిరిగే లేదన్న రీతిలో వ్యవహరించిన వైసీపీ స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా తన పట్టును బాగానే సంపాదించుకుంది. ఇక 2024లో అధికారంలోకి వచ్చిన కూటమి ఇక భవిష్యత్తులో వైసీపీ అధికారంలోకి రావడానికి వీలు లేదని ప్రకటిస్తూ తనదైన దారిలో ముందుకు సాగుతోంది. జనసేన అధికారం కోసం తగినంత బలం చాలకపోయినా రాజకీయ పొత్తుతో (పవర్) సంపాదించింది. నిజంగా పార్టీని బలోపేతం చేసే దిశగా ప్రయత్నాలు చేసి ఉంటే ఈ రెండేళ్లలో స్థానిక సంస్థల ఎన్నికల్లో పట్టు నిలుపుకునేలా బలాన్ని సంపాదించి ఉండవచ్చునని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నా.. ఇప్పుడు ఆ పార్టీకి జనంలో తన బలం తేల్చుకునే పరిస్థితులు అంతగా లేవని స్పష్టం చేస్తున్నారు. ఇదే పరిస్థితుల్లో కూటమిలో భాగస్వామి అయిన బిజెపి కేంద్రంలో అధికారంలో ఉన్నామన్న ధీమాతో తన దామాషా ప్రకారం అధికారం రాక పోతుందా అని నమ్ముతోంది. ఇలా అతి దగ్గరలో ఉన్న స్థానిక సంస్థల ఎన్నికల్లో జనం కోసం అన్ని పార్టీలు జపం చేస్తున్నాయి. ఇదే పరిస్థితి జిల్లాలో కూడా స్పష్టమవుతోంది.

• వివరాలు 3లో

అంగన్వాడీ కార్యకర్తలకు నియామక పత్రాలు అందజేత

: మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి

బనగానపల్లె, మే 24 ప్రభాతవార్త:

బనగానపల్లె పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి నూతనంగా నియామకమైన అంగన్వాడీ కార్యకర్తలు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. బనగానపల్లె నియోజకవర్గ వ్యాప్తంగా నూతనంగా ఎంపికైన 20 మంది అంగన్వాడీ కార్యకర్తలకు మంత్రి నియామక పత్రాలు అందజేసి అభినందనలు తెలిపారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ, అంగన్వాడీ కార్యకర్తలు తమకు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. చిన్నారులు, గర్భిణీలు, బాలింతల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలకు ప్రోత్సాహాన్ని అందిస్తాం

– మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్

కర్నూలు విద్య, మే 24, ప్రభాతవార్తః

క్రీడలను ప్రోత్సహించడమే కాకుండా క్రీడలకు అండగా నిలుస్తామని మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. కర్నూలు జిల్లా అక్వాటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డిఎస్ ఏ స్విమింగ్‌పూల్‌లో ఆదివారం 12వ సీనియర్ ఇంటర్ డిస్ట్రిక్ స్విమింగ్ చాంఫియన్ షిప్ పోటీలు జరిగాయి. పోటీలను ప్రారంభించిన టీజీ వెంకటేష్ మాట్లాడుతూ క్రీడల్లో పాల్గొనడం వల్ల శారీరక ధృడత్వం కలుగుతుందన్నారు. తాను మొదటి నుంచి క్రీడలను ప్రోత్సహిస్తునే ఉంటానన్నారు. తమ కుమారుడు టీజీ భరత్ కూడ క్రీడాకారుడే అన్నారు. తన మాదిరే తన కుమారుడు కూడ క్రీడలను ప్రోత్సహిస్తాడని పేర్కొన్నారు. కర్నూలు స్విమింగ్‌పూల్‌కు తమకు ఎంతో అనుబంధం ఉందన్నారు. కిట్స్ వరల్డ్ పార్కులో చిన్నపిల్లల ఈత నెర్చుకునేందుకు స్విమింగ్‌పూల్ ఏర్పాటుకు అవసరమైన చర్యలు చేపట్టాలని డిఎస్డీవో భూపతిరావుకు సూచించారు. కర్నూలు జిల్లా అక్వాటిక్ అసోసియేషన్ కార్యదర్శి రామకృష్ణ యాదవ్ జరిగిన కార్యక్రమంలో టీజీతో పాటు ఆంధ్రప్రదేశ్ ఆమెచూర్ అక్వాటిక్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఓబుల్‌రెడ్డి, కార్యదర్శి మోహన్, కోశాధికారి రమేష్, డిఎస్డీవో భూపతిరావు, స్విమింగ్ కోచ్ నటరాజ్, కెడిఏఏ జిల్లా అధ్యక్షులు నరసింహా ఆచారి, ఉపాధ్యక్షులు రమేష్, సర్వేష్ గౌడ్, కోశాధికారి దస్తగిరి, చార్టెంట్ అకౌంటెంట్ బుజ్జన్న, ఎంఎల్ శ్రీనివాసరెడ్డి మెడల్ సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. ఓవరాల్ విన్నర్స్ చాంఫియన్‌షిప్ ఎస్టీఆర్ డిస్ట్రిక్, రంగస్ చాంఫియన్ షిప్ విశాఖపట్నం జిల్లా కైవసం చేసుకున్నాయి. కర్నూలు జిల్లా క్రీడాకారులు సామియా, తస్లీమ్ 50 మీటర్ల ఫ్రీస్టైల్ విభాగంలో గోల్డ్, 50, 100, 200 మీటర్ల బటర్ ఫ్లై విభాగంలో బ్రాంచ్ మెడల్స్, సిరి చేతన రాజ్ 1500 మీటర్ల ఫ్రీస్టైల్ విభాగంలో బ్రాంచ్ మెడల్ సాధించి పతకాలు అందుకున్నారు. ఈకార్యక్రమంలో కెడిఏఏ జాయింట్ సెక్రెటరీలు రామకృష్ణ, శివరాజ్ సభ్యులు సందడి సుధాకర్, శివ, మధు, రవి, తదతరులు పాల్గొన్నారు.

కృష్ణాతీరంలో.. హెల్త్ రిసార్ట్..!

– జిల్లాలో 22 ప్రధాన పర్యాటక ప్రాంతాల గుర్తింపు

కొత్తపల్లి, మే 24, ప్రభాతవార్తఃః

నంద్యాల జిల్లాలో పర్యాటక రంగానికి ప్రాధాన్యత ఇస్తు ఆత్మకూరు నల్లమల అభయారణ్య పెద్ద పులుల అభయారణ్యం అంచుల్లో మరోవైపు కొత్తపల్లి మండలం కృష్ణానది తీర ప్రాంతం సంగమేశ్వర సమీప సిద్దేశ్వరం అడవి ప్రాంతాల్లో హెల్త్ రిసార్ట్‌ను ప్రభుత్వం పర్యాటకశాఖ ద్వారా ఏర్పాటు చేయనుంది. ప్రకృతి సహజ సిద్ద వాతావరణం సిద్దేశ్వరం అడవుల్లో అనుకూలంగా ఉంది. స్వచ్ఛమైన ప్రాణవాయువు, ఔషధ గుణాల జలాలతో కూడిన సిద్దేశ్వర తీరంలో త్వరలోనే పర్యాటక భవంతుల నిర్మాణం జరగనుంది. నంద్యాల జిల్లాలో జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా అయాశాఖల ఉన్న తాధికారుల ద్వారా 22 పర్యాటక ప్రాంతాలను గుర్తించి వాటి అభివృద్ధికి ప్రణాళికలను రాష్ట్ర ఉన్నతాధికారులకు పంపారు. పర్యాటకులు కేవలం శైవక్షేత్రాలకే పరిమితం కాకుండా బౌగోలిక చారిత్రిక విజ్ఞాన పరిశోధక ప్రాంతాల్లో పర్యటించేలా వసతుల కోసం సంస్థలకు స్థలాలు కేటాయించారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో విస్తరించిన నల్లమల అభయారణ్యాల మధ్య ప్రవహిస్తున్న కృష్ణానది ఒడ్డున ఉన్న సిద్దేశ్వరం పర్వతంపై నల్లమలలో లభించే అరుదైన వనమూలికలు ఆయుర్వేద గుణాలున్న ప్రకృతి వైద్యాన్ని సిద్దేశ్వరం కేంద్రంగా పర్యాటకులకు అందుబాటులోకి ప్రభుత్వం తీసుకురానుంది. 2016 కృష్ణా పుష్కరాల సమయంలో సంగమేశ్వరంలో ఏపీటూరిజం ఓడలను నిర్మించింది. అప్పటి ఉమ్మడి కర్నూలు....

• వివరాలు 2లో

భారీ.. ఈదురుగాలులు..!

: వర్షాలతో నేలకు ఒరిగిన చెట్లు

కర్నూలు అర్బన్ మే 24 ప్రభాతవార్త :

కర్నూలు పట్టణంలో శనివారం రాత్రి వీచిన భారీ ఈదురుగాలులు, వర్షాల కారణంగా ప్రజాజీవనం స్తంభించిన ప్రాంతాల్లో పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యే, టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు గౌరు చరితా రెడ్డి పర్యటించారు. పాత కల్లూరులోని మారెమ్మ ఆలయం వద్ద పాలకొమ్మ చెట్టు విరిగి పడిన ప్రాంతాన్ని ఆమె పరిశీలించారు. చెట్టు కూలిపోవడంతో స్థానిక ప్రజలకు ఎదురవుతున్న ఇబ్బందులపై అధికారులతో చర్చించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులకు సూచించారు. అదేవిధంగా దెబ్బతిన్న విద్యుత్ సరఫరాను త్వరితగతిన పునరుద్ధరించాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లో అధికారులను సంప్రదించాలని ఎమ్మెల్యే సూచించారు.

విపత్కర వేళ యువత సేవాభావంతో ముందుండాలి

-నగరపాలక సంస్థ కమిషనర్ ఓబులేసు
-గాలివానతో రోడ్లపై విరిగిపడిన చెట్లను స్వయంగా సిబ్బందితో కలిసి తొలగింపు

కర్నూలు మున్సిపల్, మే 24, ప్రభాతవార్తఃః

ప్రకృతి వైపరీత్యాలు, విపత్కర అత్యవసర పరిస్థితుల సమయాల్లో సహాయక, పునరుద్దరణ చర్యల్లో ఎప్పుడు యువత సేవాభావంతో ముందుండాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు పిలుపునిచ్చారు. శనివారం రాత్రి నగరంలో కురిసిన వర్షాలు, ఈదురుగాలుల ప్రభావంతో పలుచోట్ల చెటు ్ల విరిగి రహదారులపై పడిపోయిన ప్రదేశాలను ఆదివారం కమిషనర్ చల్లా ఓబులేసు పరిశీలించారు. వెంకటరమణ కాలనీతో పాటు పలు కాలనీల్లో విరిగిన చెట్ల కొమ్మలను స్వయంగా తొలగించి ట్రాఫిక్‌కు అంతరాయం కలుగకుండా చర్యలు తీసుకున్నారు. అదేవిధంగా బళ్లారి చౌరస్తా, కృష్ణనగర్‌చ, సి క్యాంపు, బి క్యాంపు ప్రభుత్వ సముదాయాల ప్రాంతం, జోహరాపురం తదితర ప్రాంతాల్లో పర్యటించి పరిస్థితులను పరిశీలించారు. వెంటనే గ్యాంగ్ వర్కు ఏర్పాటుచేసి పూడితీత పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ విరిగిన చెట్ల తొలగింపు బాధ్యత ప్రధానంగా విద్యుత్‌శాఖకు చెందినదైనా ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా మున్సిపల్ సిబ్బంది కూడ సమన్వయంతో సహాయక చర్యల్లో పాల్గొంటున్నారని తెలిపారు. సిబ్బంది వచ్చేంతవరకు ఎదురు మాడకుండా ప్రతిఒక్కరు తమవంతు బాధ్యతగా నిర్వర్తిస్తే సమస్యలు త్వరగా పరిష్కారం అవుతాయన్నారు. కార్యక్రమంలో ప్రజారోగ్యధికారి డా.ఎం రఘు, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్‌లు మునిస్వామి, రవి, రమేష్, ఉశేన్, నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

ఉపాదిహామీతో జలహారతి.. రైతులకు సాగునీటికై భరోసా

: రైతు బాగుంటేనే గ్రామం, జిల్లా అబివృద్ధి చెందుతుంది : కలెక్టరు

నంద్యాల, మే 24,ప్రభాతవార్తప్రతినిధి :

నంద్యాలలో జరుగుతున్న ఉపాధి హామీ పథకముతో జలహారతి అత్యత నాన్యతతో సాగుతుండముతో రైతులకు రాబోవు ఖరీఫ్‌కు సాగు నీటికై భరోసా కలుగుతుంది. ఇటీవల .జిల్లా కలెక్టరు అదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ఉపాధి పథకము పనులు ఎక్కడ పడితే అక్కడ కాకుండా కుంటలు,చెరువులు. నీటి కాలువల్లో చేస్తుడముతో నీటి నిల్వ శాతము పెరుగుతుంది. ముఖ్యంగా నీటి కుంటల్లో మట్టిని తీసి వేయడముతో పాటు చెరువులో పేరుకు పోయిన పూడికలను తొలగించడముతో చెరువుల్లో నీటి నిల్వలశాతము పెరిగి మరిన్నిఎకరాలకు సాగు నీరు అందే అవకాశము కలుగుతుంది అలాగే డ్రైవర్షన కాలుల్లో పెరుకు పెఒయిన చెత్త ముళ్ల పొదలు తొలగించడముతో కాలువలు శుబ్రము కావడముతో చెరువలు కెసి, కుందూ నదుల నుండి వదలుతున్న సాగు నేరుగా పొలాల్లోకి వెళ్లడముతో సాగు నీరు వృదా కాకుండా రైతులకు ఉపయోకరముగామారుతుంది. అలాంటి పనులు నంద్యాల జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామాల్లో నిత్యము జరుగుతున్నాయి. జిల్లాలోని నాగటూరు గ్రామం పేరుకు మాత్రము చాలా చిన్న గ్రామం అక్కడి రైతులు కష్టం ఎంతో పెద్దది

మారుమూల ప్రాంతంలో ఉన్న ఈ గ్రామానికి చెరువులు లేవు. కుంటలు లేవు రైతులకు జీవనాదారము ఒక్కటే నీలగండి నుండి కష్ణా నది వరకు ప్రవహించే ప్రదాన కాలువ కెసి కాలువ నీళ్లు ఈ కాలువల్లో ప్రవహించిఅక్కడి నుండిపిల్ల కాలవ్ల ద్వారా పొలాలకు చేరుతున్నాయి, అ నీరే నాగటూరు రైతుల పంటలకు ప్రాణాదారము ఈకాలువ కింద దాదాపు 150మంది రైతుకలు మినుములు కందులు మొక్క జొన్న వంటి పంటలు ఇక్కడ ప్రదానంగా సాగుఅవుతున్నాయి ఈసమస్యను గుర్తించిన గ్రామ ప్రజలు రైతులు అదికారుల దృష్టికి తీసుకుని వెళ్లగా వెంటనే స్పందించిన జిల్లా యంత్రాంగము మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాదిపథకము కింద పూడికతీత పనులకు అమోదు తెలిపింది. రూ 6.12 లక్షల వ్యంలో పనులు మంజూరు చేసి అలశ్యముచేయకుండాప్రారంభించారు. గత రెండు వారాలుగా ప్రతి రోజు సుమారు 120మంది శ్రామికులు కాలువల్లో పూడికతీత పనులు చేస్తున్నారు. శ్రమజీవులచెమటతో కాలువ మళ్లి పునరజీవము పొందుతుంది. ఒక వైపు రైతులకు నీటి సమస్యల పరిస్కారము కాగా మరోవైపు గ్రామీన కార్మికులకు ఉపాది అవకాలు కులగడము ఈ పనుల ప్రత్యేకతగా నిలిచింది.

నాగటూరు కాలువలపైకలెక్టరు స్పందన

నాగటూరు గ్రామంలో జలదార జలమారతి కార్యక్రమం కింద గ్రామీన ప్రాంతంల్లో రైతులు ఎదర్కొంటున్న సమస్యలను గుర్తించి తక్షణ పరాప్కారం మూపడము ప్రభుత్వ ప్రదాన లక్ష్యమని కలెక్టరు రాజకుమారి అన్నారు. ఈసందర్భముగా గ్రామస్తులంతా కలెక్టరు కృతజ్ఞతలు చెప్పారు.

హెడ్ కానిస్టేబుల్.. ఓవర్ యాక్షన్..!

(మొదటి పేజీ తరువాయి) :

అక్రమాలకు సైసై..?
ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో క్షేత్రస్థాయిలో జరుగుతున్న అక్రమాలు, అన్యాయాలు, పోలీసు అధికారుల పనితీరు ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఉన్నతాధికారులకు నివేదికలివ్వడం స్పెషల్ బ్రాంచ్ (ఎస్‌బీ) సిబ్బంది విధి. జిల్లా పరిధిలో చీమ చిటుక్కుమన్నా వెంటనే ఉన్నతాధికారులకు తెలియజేయాలి. స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులు, బాధితులతో పోలీస్ సిబ్బంది మాట్లాడుతున్న తీరు, కేసులు డీల్ చేస్తున్న విధానం, అక్రమార్కులకు కొమ్ముకాస్తున్న వైనం ఇలా అన్నింటిని క్షుణ్ణంగా గుర్తించాలి. కానీ.. అధిక శాతం ఎస్‌బీ సిబ్బంది పనితీరు ఇందుకు భిన్నంగా ఉందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.
వచ్చిదాంట్లో వాటాలా..? : లా అండ్ ఆర్డర్ పోలీసులతో కుమ్మక్కై, వారి అరాచకాలు, అక్రమాలు, అడ్డగోలు దందాలకు కొందరు ఎస్‌బీ సిబ్బంది అండగా నిలుస్తున్నారనే విమర్శలున్నాయి. ఏళ్లతరబడి ఒకచోట పోస్టింగ్‌లో కొనసాగుతూ అక్రమ సంపాదనకు రుచిమరిగి అందినకాడికి దండుకుంటున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. వారు పనిచేస్తున్న స్టేషన్ లిమిట్స్‌లో దందాలు, అక్రమాలు, అరాచకాలు, పోలీసుల సెటిల్‌మెంట్లు జరుగుతున్నా చూసీచూడనట్లు వ్యవహరిస్తూ పోలీస్ ఉన్నతాధికారులకు ఎలాంటి రిపోర్టులు ఇవ్వడం లేదన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. ప్రధానంగా జిల్లా పరిధిలోని పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో ఏళ్ల తరబడి పాతుకపోయిన ఎస్‌బీ క్షేత్రస్థాయి అధికారులపై ఇలాంటి ఆరోపణలు బలంగా ఉన్నాయి.
ఆరోపణలు రాగానే హడావిడి..! :; పోలీస్ అధికారుల అక్రమాలు, అరాచకాల గురించి ఆరోపణలు బయటకొచ్చినా, ఏదైనా మీడియాలో కథనాలు వచ్చినా ఎస్‌బీ సిబ్బంది నానా హైరానా పడతారు. హడావిడిగా తెలిసిన వ్యక్తులందరికీ ఫోన్లు చేసి, ఏ ఇన్‌స్పెక్టర్..? ఎక్కడ అక్రమాలు జరిగాయి..? మీకు సమాచారం ఎలా వచ్చింది ? మాకు కూడా చెప్పండి అంటూ ఆరా తీస్తారు. అంతా తెలుసుకున్న తర్వాత అక్రమ అధికారులతో మిలాఖత్ అవుతారు. ఆరోపణలు అన్ని ఫేక్ అని, కావాలనే మీడియాలో రాశారని, ఎలాంటి ఆధారాలు లేవంటూ ఉన్నతాధికారులకు రిపోర్టు ఇచ్చి అక్రమార్కులకు కొమ్ము కాస్తున్నట్లు తెలుస్తుంది. ఇటీవల జిల్లా పరిధిలోని ఓ పోలీస్ స్టేషన్ లో కొందరు పోలీస్ అధికారులపై అవినీతి ఆరోపణలు వచ్చినా.. క్షేత్రస్థాయి ఎస్‌బీ అధికారులు మాత్రం తప్పుడు నివేదికలు ఇచ్చినట్లు సమాచారం. ఎన్ని ఆరోపణలు వచ్చినా మీకేం కాదు సార్.. మేం చూసుకుంటాం. మేము ఇక్కడ ఎస్‌బీలో ఉన్నంతవరకు మీపై ఎలాంటి రిపోర్టు వెళ్లకుండా చూసుకుంటాం.. మీరు మమ్మల్ని చూసుకోండ్తి అన్నట్లు స్థానిక పోలీసులకు భరోసా ఇచ్చినట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఫలితంగా కొందరు ఇన్‌స్పెక్టర్లు, ఎస్సైలు అక్రమాలకు పూర్తిగా తెర తీసినట్లు ఆరోపణలు వస్తున్నాయి.
ఎస్పీ హెడ్ కానిస్టేబుల్ ఓవర్ యాక్షన్..! :ఎమ్మిగనూరు పట్టణంలోని పోలీసు స్టేషన్ లో అధికారులు కంటే ఎస్పీ హెడ్ కానిస్టేబుల్ ఓవర్ యాక్షన్ వల్ల పోలీసు సిబ్బంది, స్టేషన్ కు వచ్చే బాధితులు విసుగు చెందుతున్నారు. ఏళ్ల తరబడి మంత్రాలయం, ఎమ్మిగనూరు లో ఒకే పోస్టింగ్‌లో తిష్టవేసి నేను నిజాయితీ పరుడు అని.. ఒక్క రూపాయి కూడ తీసుకోకుండా డ్యూటీ చేస్తానని గొప్పలు చెప్పుకోవడం ఈయనకు అలువాటు. పోలీస్ స్టేషన్ పరిధిలో క్షేత్రస్థాయిలో జరుగుతున్న అక్రమాలు, అన్యాయాలు, పోలీసు అధికారుల పనితీరుపై ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఉన్నతాధికారులకు నివేదికలివ్వడం వదిలేసి స్టేషన్ లో తలుపులు ఏందుకు తెరిచారు.. ఏవరు కూర్చున్నారు.. ఏందుకు వచ్చారు.. ఇక్కడ కూర్చునే అధికారం మీకు లేదు వెళ్లిపోండి.. సిబ్బందిని మీరు ఏం చేస్తున్నారు అంటూ వారిపై విరుచుకుపడటం వంటి వాచ్ మెన్ డ్యూటీ చేయడం పట్ల ఉద్యోగం పై ఉన్న శ్రద్ధ స్టేషన్ పై ఏందుకో అర్థం కావడం లేదని స్టేషన్ కు బాధితులు చర్చించుకుంటున్నారు. ఈ హెడ్ కానిస్టేబుల్ నోటి దురుసు వల్ల ఓవర్ యాక్షన్ చూస్తే.. ఈయన స్టేషన్ కు పెద్ద బాస్ ఏమో అని భయంతో న్యాయం కోసం స్టేషన్ కు వచ్చే బాధితులు వణికిపోతున్నారంటా..? ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం స్పందించి హెడ్ కానిస్టేబుల్ ఓవర్ యాక్షన్ పై పూర్తి స్థాయిలో విచారణ చేసి దూర ప్రాంతాలకు బదిలీ చేయాలని ప్రజలు కోరుతున్నారు.

కృష్ణాతీరంలో.. హెల్త్ రిసార్ట్..!

(మొదటి పేజీ తరువాయి) : జిల్లా కలెక్టర్ సిహెచ్ విజయమోహన్ సంగమేశ్వరం నుండి శ్రీశైలం వరకు బోటుప్రయాణానికి ప్రత్యేక పడవను కొనుగోలు చేసేందుకు ప్రభుత్వాన్ని ఒప్పించారు. ఆత్మకూరు నుండి సంగమేశ్వరం వరకు 40కిలోమీటర్ల రోడ్డు నిర్మించి పుష్కరఘాట్ నిర్మాణం జరిగింది. అలాగే భారతదేశంలో రెండవ సరస్వతి క్షేత్రం ఆంధ్రప్రదేశ్‌లో ఏకైక క్షేత్రం కొలనుభారతి క్షేత్రాన్ని పర్యాటక రంగంగా అభివృద్ధి చేసేందుకు ఆలయ నూతన నిర్మాణ పనులు అప్పుడు ప్రారంభించారు. ఎన్ని సంవత్సరాలు గడుస్తున్నా ఇటు పర్యాటకశాఖ అటు దేవాదాయశాఖ కానీ క్షేత్రాన్ని దత్తత తీసుకున్న శ్రీశైల దేవస్థానం కానీ కొలనుభారతి క్షేత్రాన్ని ఏరకంగా అభివృద్ధి చేయలేదు. సంగమేశ్వరానికి కూతవేటు దూరంలో ఉన్న కృష్ణానది అవుతలి ఒడ్డులో ఉన్న తెలంగాణ హరిత పర్యాటకశాఖ అభివృద్ధి అద్భుతంగా చేసింది. కానీ సంగమేశ్వరం, కొలనుభారతి, సిద్దేశ్వరం ప్రాంతాల్లో పర్యాటర రంగం ఏమాత్రం అభివృద్ధి కాలేదు. తెలంగాణ కల్వకుర్తి నుండి రూ.1200 కోట్ల జాతీయ రహదారి 167కె నిర్మిస్తున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య కృష్ణానదిపై తీగెల వంతెన నిర్మాణం ప్రారంభం కానుంది. ఈక్రమంలో సిద్దేశ్వరం వద్ద పర్యాటక కేంద్రం ఏర్పాటుచేస్తే ఈ ప్రాంతం అభివృద్దే కాక ఎంతో మందికి నిరుద్యోగ ఉపాధి అవకాశాలు ప్రభుత్వ ఖజానకు ఆదాయం సమకూరుతుంది.

అనధికార ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తే చర్యలు

కర్నూలు మున్సిపల్, మే 24, ప్రభాతవార్త: నగరంలోని కూడళ్ళు, ప్రధాన రహదారులు, భవనాలపై అనుమతి లేకుండా ఫ్లెక్సీలు, బ్యానర్లు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు ఆదివారం హెచ్చరించారు. మున్సిపల్ చట్టం ప్రకారం ఎక్కడ పడితే అక్కడ ఫ్లెక్సీలు, పోస్టర్లు, బ్యానర్‌లు ఏర్పాటు చేయడం చట్టవిరుద్ధమని తెలిపారు. అనధికారంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీల వల్ల ప్రమాదాలు సంభవించినట్లయితే సంబంధిత నిర్వాహకులపై కేసులు నమోదుచేయడం పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. విపరీతమైన గాలులు వీచిన సమయంలో ఫ్లెక్సీలు వాహనాలపై పడే అవకాశం ఉండటంతో పాటు వాటిని చూస్తు వాహనదారులు ముందున్న పరిస్థితులను గమనించక ప్రమాదాలకు గురవుతున్న ఘటనలు చోటుచేసుకుంటున్నాయన్నారు. అదేవిధంగా నగర సుందరీకరణ కోసం నగరపాలక సంస్థ లక్షల రూపాయలు వెచ్చించి అభివృద్ధి పనులు చేపడుతుందని కూడళ్లు, డివైడర్లు, గోడలపై పోస్టర్‌లు అతికించడం, ఫ్లెక్సీలు కట్టడం ద్వారా నగర అందాన్ని పాడుచేస్తే భారీ జరిమానాలు విధించాల్సి వస్తుందని హెచ్చరించారు. ప్రజలు రాజకీయ పార్టీలు, సంఘాలు, ప్రైవేట్‌సంస్థలు, మున్సిపల్ నిబంధనలు పాటించి నగర పరిశుభ్రత సుందరీకరణ పరిరక్షణకు సహకరించాలని కమిషనర్ కోరారు.

మా కాలనీలో మురికి కాలువలు నిర్మించండి

వెల్దుర్తి, మే 24, ప్రభాతవార్త : మా కాలనీలో మురికి కాలువలు నిర్మించాలని వెల్దుర్తి మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని ఐజి నగర్ కాలనీవాసులు అధికారులను, నాయకులను వేడుకుంటున్నారు. ప్రభుత్వాలు మారుతున్న తమ తలరాతలు మారడం లేదని వారు ఆవేదన చెందుతున్నారు. నేటి యుగంలో మురికి కాలువలు లేకపోవడం విచారకరమన్నారు. ఎన్నికల సమయంలో మీ కాలనీలో మురికి కాలువలు రోడ్లు వేయిస్తామని ప్రజా ప్రతినిధులు చెప్పారని అయితే అవి నేటికీ నెరవేరడం లేదన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, స్థానిక నాయకులు కల్పించుకొని మాకు మురికి కాలువలు,సిసి రోడ్డు వేయాలని కాలనీవాసులు కోరుతున్నారు

క్రీడల్లో రాణించే వారికి మంచి భవిష్యత్..

– క్రీడలు మానసికోల్లాసాన్నిస్తాయి

– టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి ఈబీజీ గోవింద్‌గౌడ్, యువ నాయకులు రాజేంద్రగౌడ్

హొళగుంద, మే 24, ప్రభాతవార్త; క్రీడల్లో రాణించే వారికి మంచి భవిష్యత్ ఉంటుందని, ప్రతిఒక్కరూ క్రీడల్లో రాణించాలని టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి ఈబీజీ గోవింద్‌గౌడ్, యువ నాయకులు రాజేంద్రగౌడ్, భువనేశ్వర్‌గౌడ్, లక్ష్మీనారాయణగౌడ్ పిలుపునిచ్చారు. మండలకేంద్రమైన హొళగుందలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో వేసవి సెలవుల సందర్బంగా టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి ఈబీజీ గోవింద్‌గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అనసూయమ్మ మెమోరియల్ రాష్ట్ర స్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం ముగిసింది. ఏపీఎస్ హొళగుంద వర్సెస్ హులేబీడు జట్ల మధ్య ఫైనల్ మ్యాచ్ హోరాహోరీగా సాగింది. ముందుగా టీడీపీ యువ నాయకులు రాజేంద్రగౌడ్, భువనేశ్వర్‌గౌడ్, లక్ష్మీనారాయణగౌడ్ టాస వేసి మ్యాచ్‌ను ప్రారంభించారు. మొదట బ్యాటింగ్ చేసిన హులేబీడు టీం 10 ఓవర్లలో 97 పరుగులు ఏసింది. దీంతో హులేబీడు టీం టోర్నమెంట్ విజేతగా నిలిచింది. విజేతగా నిలిచిన హులేబీడు టీంకు మండల ప్రధాన కార్యదర్శి గోవింద్‌గౌడ్, యువ నాయకులు రాజేంద్రగౌడ్, భువనేష్‌గౌడ్, లక్ష్మీనారాయణగౌడ్ తదితరులు రూ.50 వేలు నగదు బహుమతితో పాటు కప్‌ను అందించారు. రన్నర్‌గా నిలిచిన ఏపీఎస్ హొళగుంద టీంకు రూ.30 వేలు నగదు బహుమతితో పాటు కప్‌ను అందించారు. ఈ సందర్భంగా యువ నాయకుడు రాజేంద్రగౌడ్ మాట్లాడుతూ క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలన్నారు. క్రీడాస్ఫూర్తితో ఆడాలన్నారు. క్రీడలు శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించడంతో పాటు నైతిక సామాజిక వికాసాలను పెంపొందిస్తాయన్నారు. యువత క్రీడల్లో చురుగ్గా పాల్గొని ఉన్నత స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. యువత చెడు వ్యసనాలకు పోకుడా ఉన్నతమైన లక్ష్యాలతో తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలన్నారు. యువతను ఇదే విధంగా ఎల్లప్పుడూ తమ ప్రోత్సాహం ఉంటుదన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు బాగోడి రాము, మాజీ మండల కన్వీనర్ వీరన్నగౌడ్, తెలుగు యువత అధ్యక్షుడు బకాడి వీరేష్, మైనారిటీ అధ్యక్షుడు మోయిన్, బుడగ జంగాల రామంజిని, మైనారిటీ ప్రధాన కార్యదర్శి అబ్దుల్‌రహమాన్, వీరేష్, తిమ్మారెడ్డి, హుసేన్‌పీరా, కన్నయ్య, గిరి, పవన్, బీజేపీ నాయకులు ప్రసాద్, జాంటి వీరేష్, ఆర్గనైజర్లు శాలి, అమాన్, మల్లయ్య, సిద్ధార్థ, మల్లి, బాగోడి శీను తదితరులు పాల్గొన్నారు.

పొన్నకల్లు దాడులను అరికట్టలేని పోలీసులపై చర్యలు తీసుకోవాలి

– జిల్లా కురువ సంఘం నేతల డిమాండ్

గూడూరు, మే 24, ప్రభాతవార్త : గూడూరు మండలం పొన్నకల్లు గ్రామంలో జరుగుతున్న వరుస దాడులను అరికట్టలేని కోడుమూరు సి.ఐ తబ్రేజ్,స్థానిక ఎస్.ఐలపై తక్షణమే శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కురువ సంఘం నేతలు డిమాండ్ చేశారు. ఆదివారం గ్రామంలో జరిగిన అగ్ని ప్రమాద బాధిత కుటుంబాలను కురువ సంఘం నేతలు జిల్లా కురువ సంఘం అధ్యక్షులు గుడిసె శివన్న,ప్రధాన కార్యదర్శి ఎం.కె రంగస్వామి,ఉమ్మడి జిల్లా గొర్రెల సంఘం అధ్యక్షుడు కె.శ్రీనివాసులు,ఉపాధ్యక్షుడు ధనుంజయలు సందర్శించి ఆ కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్బంగా సంఘం పెద్దలంతా ఇక్కడ జరుగుతున్న అన్యాయాలపై బాధిత కుటుంబాలకు రక్షణ చర్యలు కల్పించడంలో ఇక్కడి పోలీసులు ఘోరంగా విఫలమయ్యారని ఆరోపించారు. అంతే గాక ఈ ప్రమాదానికి కారుకులైన వారిపై ఇంత వరకు ఎలాంటి విచారణ కానీ చర్యలు కానీ తీసుకోవడం లేదని ఆంధోళన వ్యక్తం చేశారు. దీంతో గ్రామంలో ఎప్పుడు ఎలాంటి ఘటనలు చొటుచేసుకుంటాయోనన్న భయం నీడన బాధిత కుటుంబాలు మగ్గుతున్నాయన్నారు. ఫోక్సో కేసులో ప్రధాన నిందితుడిని అరెస్టు చేసి మిగతా వారిని అరెస్టు చేయక పోగా మిగతా వాళ్ల నుంచి అమ్మాయి వారిని గ్రామంలో రాకుండా చేశారని ఆరోపించారు. ఫోక్సో కేసులో ఉన్న నిందితులకు ఎస్పీ,కలెక్టర్,జిల్లా జడ్జీలు రక్షణ కల్పించాలని గ్రామ గ్రామాన సభలు,సమావేశాలు నిర్వహిస్తుంటే వీటిపై కోడుమూరు సి.ఐ,ఎస్.ఐలు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. అంతే గాక తమ వారిపై ప్రత్యక్ష దాడులకు దిగడమే గాక గడ్డివాములు,మోటార్లను పగులగొట్టుతున్నారని ఆరోపించారు. ఇలాంటి వాటిపై గ్రామ ప్రజలకు రక్షణ కల్పించాలంటే తక్షణమే గ్రామంలో పోలీసు పికెటింగ్ ఏర్పాటు చేయాలని జిల్లా పోలీసు ఉన్నతాధికారులను కోరారు. ఈ సందర్శనలో జిల్లా కురువ కోశాధికారి కె.సి నాగన్న,బి.సి తిరుపాల్,కె.ఎల్లయ్య,కె.మల్లికార్జున,మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ మహానాడు కార్యక్రమాలను విజయవంతం చేద్దాం

– దిశానిర్ధేశించిన నేతలు డి.విష్ణువర్ధన్‌రెడ్డి, ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి

కోడుమూరు,మే 24, ప్రభాతవార్త : ఈ నెల 27,28వ తేదిలల్లో జరిగే తెలుగుదేశం మహానాడు కార్యక్రమాలను విజయవంతం చేద్దామని కోడుమూరు మండల టీడీపీ నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో మహానాడు కార్యక్రమాలపై ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా జరిగిన సమావేశంలో స్థానిక టీడీపీ నాయకులు అనుగొండ రామక్రిష్ణారెడ్డి, కె.యి మల్లికార్జున గౌడ్, గంగాధర్ నాయుడు, గోపాల్ నాయుడు, బి.ఎల్లప్ప నాయుడులు మహానాడు కార్యక్రమాలను జయప్రదం చేయాలనే విషయంపై పార్టీ శ్రేణులతో సమీక్షించారు. రాష్ట్రంలో టీడీపీ పార్టీని స్థాపించి 44వ ఏళ్ల సంవత్సరాల కాలం పూర్తి చేసుకుందన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి ఏటా మహానాడు ఉత్సవ కార్యక్రమాలను ఎంతో వైభవంగా నిర్వహించిన సందర్భాలున్నాయన్నారు. అయితే ఈ ఏడాది పశ్చిమాశియాల్లో జరుగుతున్న యుద్దాల వల్ల పెరిగిన చమురు ధరలతో దేశంలో తీవ్ర ఆర్థిక సంక్షోభం తలెత్తిందని అన్నారు. ఇలాంటి సమయంలో ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొనేందుకు పొదుపు చేయాలని దేశ ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ఇచ్చిన ఆదేశాల మేరకు మహానాడు కార్యక్రమాలను కూటమి ప్రభుత్వ ముఖ్యమంత్రి నారా చ ంద్రబాబు నాయుడు,నారాలోకేష్‌లు జూమ్ ద్వారా పార్టీ శ్రేణులకు సందేశాలను ప్రసారం చేసేందుకు సిద్ధం చేశారన్నారు. ఈ కార్యక్రమాలను రెండు రోజుల పాటు అన్ని నియోజకవర్గంలో ఏర్పాటు చేసుకున్న క్లస్టర్ గ్రామాలల్లో మహానాడు కార్యక్రమాలను ప్రదర్శించేందుకు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. నియోజకవర్గంలోని కోడుమూరు, గూడూరు, సి.బెళగల్ మండలాల్లో మహానాడు కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు జిల్లా కెడిసిసి బ్యాంకు చైర్మన్ డి.విష్ణువర్ధన్‌రెడ్డి, కోడుమూరు శాసన సభ్యులు బొగ్గుల దస్తగిరిలు ప్రత్యేక చొరవ చూపుతున్నారని, నేతల ఇచ్చిన ఆదేశాల మేరకు మహానాడు కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఆయా గ్రామాల నుంచి వచ్చిన టీడీపీ శ్రేణులు కోడుమూరు సొసైటీ అధ్యక్షుడు త్రివేది, వెంకటగిరిరాజు, బి.బలరామ్, ఇ.రవీంద్ర గౌడ్, జిల్లా మాల మహానాడు అధ్యక్షులు మునిస్వామి, అమడగుంట్ల సురేష్, శంకర్‌రెడ్డి, ఇంతియాజ్, మాడల్ స్కూల్ చైర్మన్ మధు, వెంకటేశ్వర్లు, కౌలుట్ల, నీహార్, క్రిష్ణాపురం పురుషోత్తమ్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, బడెసాగౌడ్, హనుమంతప్ప, బి.ఎస్ బోసు, రవి తదితరులు పాల్గొన్నారు.

జీనియస్ గ్లోబుల్ పై చర్యలు తీసుకోవాలని

గోనెగండ్ల, మే 24, ప్రభాతవార్త : జిల్లా విద్యాశాఖ అనుమతులు లేకుండా 9వ తరగతి అడ్మిషన్‌లు జరుపుతున్న జీనియస్ గ్లోబుల్ స్కూల్ యాజమాన్యం పై విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆర్‌వైఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షుడు రాజేష్‌నాయుడు డిమాండ్ చేశారు.ఆదివారం పాఠశాల ఎదుట అరగంట పాటు నిరసన తెలిపారు.ఆయన మాట్లాడుతూ జీనియస్ గ్లోబుల్ స్కూల్ ను రేకుల షెడ్‌లో నిర్వహిస్తున్నారని అది కూడా పెట్రోల్ బంక్‌ను అనుకొని నిర్వహిస్తుండటం దారుణం అన్నారు.ఈ పాఠశాలలో అర్హత లేని ఉపాధ్యాయులు చాల మంది ఉన్నారని తెలిపారు.పాఠశాలలో నిబంధనలకు వ్యతిరేఖంగా అడ్మిషన్‌లు జరుగుతున్నాయని కావున పాఠశాల పర్మిషన్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఉమేష్,రవి,రమణ,జానీ,జశ్వంత్,సుధాకర్ పాల్గొన్నారు.

–: జీనియస్ గ్లోబుల్ స్కూల్‌ను నోటీసులు ఇచ్చాం – రామాంజినేయులు,ఎంఈవో,గోనెగండ్ల.

గోనెగండ్లలోని జీనియస్ గ్లోబుల్ స్కూల్‌లో 9వ తరగతి అడ్మిషన్‌కు ప్రభుత్వ అనుమతులు లేవు.ఇప్పటికే పాఠశాల యాజమాన్యంకు నోటీసులు కూడా జారీ చేశామని.ఈ విషయంను జిల్లా విద్యాశాఖ అధికారి దృష్టికి తీసుకువెలతాము.నిబంధనల ప్రకారమే ప్రవేట్ పాఠశాలలు నిర్వహణ ఉండాలి.లేక పోతే చర్యలు తప్పవు.

గోనెగండ్లకు తాగునీటి సమస్యకు చెక్

– మైక్రోఫీల్టర్ ఏర్పాటు.. శరవేగంగా పనులు

గోనెగండ్ల, మే 24, ప్రభాతవార్త : మండల కేంద్రమైన గోనెగండ్లకు 20ఏళ్లుగా ఉన్న తాగునీటి సమస్య మరో పది రోజులలో తీరనున్నట్లు ఆర్‌డబ్ల్యుఎస్, గ్రామ అధికారులు తెలుపుతున్నారు. గ్రామ పంచాయతీ అధికారులు,ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు,ట్యాంక్‌ను పరిశీలించారు.దీంతో గోనెగండ్ల,ఐరన్‌బండ,గ్రామాలకు తాగునీటి సమస్యకు చెక్ పడనుందన్నారు.గోనెగండ్ల ఎస్ఎస్ ట్యాంక్ ఒక్కసారి పూర్తిగా నిండితే ఆరు మాసాల వరకు నీటి ఇబ్బంది ఉందని అధికారులు తెలిపారు. శుద్దమైన తాగునీరు అందించేందుకు గాను మైక్రోఫీల్టర్‌ను ఎర్పాటు చేసినట్లు వారు తెలిపారు.అందుకు సంబందించిన పనులు శరవేగంగా జరుగుతున్నాయి. రూ.28లక్షలతో మైక్రోఫీల్టర్‌ను కొనుగోలుచేసినట్లు వారు తెలుపుతున్నారు.ఏర్పాటు చేసే మైక్రోఫీల్టర్ ఎస్ఎస్ ట్యాంక్‌లో ఉన్న వాటర్‌తో రోజుకు 7లక్షల లీటర్లు నీటిని శుద్ది చేసి గ్రామానికి సరఫరా చేయనుంది.దీంతో గోనెగండ్ల,ఐరన్‌బండ గ్రామస్థులు శుద్దమైన జలం తాగే అవకాశం రానుంది.అయితే ఈపనులు మరో పది రోజులలో మైక్రోఫీల్టర్ పనులు కూడా పూర్తి అవుతాయన్నారు.ప్రస్తుతం కొళాయిలకు పచ్చగా ఉన్న నీరు వస్తుండటంతో గ్రామాలలోని చాల మంది ప్రజలు ఈనీరు తాగడం లేదు.ఇక మైక్రోఫీల్టర్ ఏర్పాటు అయితే శుద్దజలం గ్రామానికి సరఫరా అవుతాయని తెలిపారు.

ఆరోగ్యానికి, ఆత్మరక్షణకు కరాటే సాధన అవసరం

: యూనివర్సల్ కరాటే అసోసియేషన్ అధ్యక్షులు బేస్త పురుషోత్తం

కర్నూలు హాస్పిటల్, మే 24, ప్రభాతవార్త: యూనివర్సల్ కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం పెద్ద మార్కెట్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన అసోసియేషన్ అధ్యక్షులు బేస్త పురుషోత్తం మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు కరాటే, ఉషూ వంటి మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవాలని సూచించారు. కరాటే సాధన వల్ల ఏకాగ్రత, పట్టుదల, ధైర్యం పెరుగుతాయని, ముఖ్యంగా మహిళలకు ఆత్మరక్షణలో ఎంతో ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. విద్యార్థులు క్రీడల్లో ప్రతిభ కనబర్చి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అనంతరం విజేతలకు కలర్ మరియు బ్లాక్ బెల్ట్‌లతో పాటు సర్టిఫికెట్లు అందజేశారు. యూనివర్సల్ కరాటే డైరెక్టర్ టి.శ్రీనివాసులు మాట్లాడుతూ ఈ టెస్టుల్లో 30 మంది క్రీడాకారులు పాల్గొని 8 ఈవెంట్లలో ప్రతిభ చూపారని తెలిపారు. బ్లాక్ బెల్ట్ సాధించిన విద్యార్థులను అభినందిస్తూ, కార్యక్రమంలో చిన్న శ్రీనివాసులు, సుధాకర్, చిరంజీవులు, అమితేశ్వర్, శ్రీనివాస్ క్రాంతి ఎగ్జామినర్లుగా పాల్గొన్నారని చెప్పారు.

థైరాయిడ్ ఆరోగ్యంపై అవగాహన పెంపు అవసరం

కర్నూలు హాస్పిటల్, మే 24, ప్రభాతవార్త : ప్రతి సంవత్సరం మే 25న నిర్వహించే ప్రపంచ థైరాయిడ్ దినోత్సవం సందర్భంగా థైరాయిడ్ సంబంధిత వ్యాధులపై ప్రజల్లో అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని కర్నూలు మెడికవర్ ఆసుపత్రి వైద్యులు తెలిపారు. సరైన పోషకాహారం, క్రమబద్ధమైన జీవనశైలి మరియు ఆరోగ్య పరీక్షల ద్వారా థైరాయిడ్ సమస్యలను నియంత్రించవచ్చని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ శరీరంలోని శక్తి వినియోగం, హార్మోన్ల సమతుల్యత మరియు మెటాబాలిజాన్ని నియంత్రించడంలో థైరాయిడ్ గ్రంథి కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. అలసట, బరువు మార్పులు, జుట్టు రాలడం, మెడ వద్ద వాపు, గుండె వేగంగా కొట్టుకోవడం వంటి లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. ప్రారంభ దశలోనే గుర్తిస్తే మందులు మరియు జీవనశైలి మార్పులతో సమస్యను అదుపులో ఉంచవచ్చని చెప్పారు. అయోడిన్, ఇనుము, జింక్ వంటి పోషకాలు ఉన్న ఆహారం తీసుకోవడం ద్వారా థైరాయిడ్ ఆరోగ్యం మెరుగుపడుతుందని వైద్యులు వివరించారు. అధికంగా వేయించిన ఆహారం, అసమతుల్య భోజనం, మానసిక ఒత్తిడి వంటి కారణాలు థైరాయిడ్ సమస్యలను పెంచే అవకాశముందని హెచ్చరించారు. ప్రజల్లో అవగాహన పెంపొందించడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి తోడ్పడవచ్చుని ఆసుపత్రి నిర్వాహకులు తెలిపారు.

జయప్రదం చేయండి

: రాష్ట్రస్థాయి రాజకీయ శిక్షణ తరగతులు

పత్తికొండ, మే 24, ప్రభాతవార్త: జూన్ 1 నుండి 5 వరకు జరగబోయే రాష్ట్రస్థాయి రాజకీయ శిక్షణ తరగతులు పల్నాడు జిల్లా కోటప్పకొండ లో నిర్వహిస్తున్నటువంటి రాజకీయ శిక్షణ తరగతులకు తరలిరావాలని ఈరోజు చదువుల రామయ్య భవనంలో విలేకరుల సమావేశంలో ముఖ్య అతిథులుగా జిల్లా ఉపాధ్యక్షులు హనుమేష్ పాల్గొనడం జరిగినది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ దేశంలో నిరుద్యోగం పెరిగిపోతుంది స్వయానా సుప్రీంకోర్టు జడ్జి నిరుద్యోగులను కాక్రోస్తో పోల్చడం నిరుద్యోగులకు ఉద్యోగాల అవకాశాలు కల్పించకపోవడం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యువత దృష్టిని మళ్లించడానికి మతాల పేరుతో కులాల పేరుతో దేశంలో యువకులను పక్కదారి పట్టిస్తున్నారు వారిని సరైన దారిలో నిర్వహించడానికి ఎంతో ఉపయోగపడతాయని ఎంతో ప్రాధాన్యతతో కూడుకున్నవి యువతి యువకులు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా పిలుపునివ్వడం జరిగినది ఈ కార్యక్రమంలో పత్తికొండ మండల కార్యదర్శి సిద్దు అధ్యక్షులు పరమేశు ఏఐవైఎఫ్ నాయకులు ఉపేంద్ర ఆచారి రవి రషీద్ తదితరులు పాల్గొన్నారు

బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం



వెల్దుర్తి, మే 24, ప్రభాతవార్త : వెల్దుర్తి మండలం లో అకాల మరణం చెందిన వారి కుటుంబాలకు ఆదివారం జనసేన పార్టీ జిల్లా నాయకులు నాయకులూ బాబ్జి ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేశారు. జనసేన పార్టీ అధ్యక్షులు గౌ. శ్రీ. కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు జనసేన పార్టీ సభ్యులు అయిన వెల్దుర్తి కి చెందిన తీ. గాబ్రియేలు , పుల్లగుమ్మి కి చెందిన లీ. ఎల్లకృష్ణ ఆకాల మరణం చెందడం జరిగింది. వారి కుటుంబాలకు భరోసాగా తనవంతుగా ఒక్కొక్కరికి 5 వేల రూపాయలు చొప్పున ఇద్దరికి కలిపి మొత్తం 10 వేల రూపాయలను జిల్లా జనసేన పార్టీ ప్రోగ్రాం కమిటీ కోర్డినేటర్ మెంబెర్ నాయకల్లు బాబ్జి నగదును ఆర్థిక సహాయంగా అందించడం జరిగింది. మును ముందు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని బాబ్జి అన్నారు. జనసేన పార్టీ సభ్యులు సోమరాజు, అసెర్, రమణ,ఆది,చిన్న,హరి రాముడు, సూరన్న,ఖలీల్, దిలీప్ పాల్గొన్నారు.

ప్రీమియర్ లీగ్ క్రికెట్‌ను విజయవంతం చేయండి

ఆత్మకూరు, మే 24, ప్రభాతవార్త: ఆదివారం పట్టణంలోని ఎన్టీఆర్ కెవికె స్టేడియం లో ప్రీమియర్ సీజన్ 2 క్రికెట్ టోర్నమెంట్ లో ఆడే 10 టీమ్ ల కెప్టెన్ లతో కలిసి 150 మందికి క్రీడాకారులకు సంభందించి న టీ షర్ట్స్ లను. దాతలతో కలిసి పంపిణి చేశారు ఈ సందర్భంగా ఆత్మకూరు స్పోర్ట్స్ క్లబ్ పసిఫిల్ మున్నా మాట్లాడుతూ అన్ని క్రీడలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో మెగా క్రికెట్ టోర్నమెంట్ ను ఐపిఎల్ తరహాలో నిర్వహిస్తున్నమన్నారు.ఈ టోర్నమెంట్ లో గ్రామీణ క్రీడాకారులతో పాటు పట్టణంలో ఉన్న ఆసక్తిగా క్రీడాకారులను దాదాపుగా 150 మందిని ఎంపిక చేశామని తెలిపారు.25 వ తేదీ నుండి ప్రారంభమై 7రోజులపాటు జరుగుతుంది అని తెలిపారు.అలాగే క్రీడల్లో గెలుపు ఓటమిలు సహజమని అందరూ ఈ యొక్క ప్రీమియర్ లీగ్ ను విజయవంతం చేయాలనీ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో స్టేడియం ఇంచార్జి జునైద్ భాష, జబ్బార్, క్రీడాకారులు, పాల్గొన్నారు.

భవిష్యత్ తరాలకు కూడా వెన్నుపోటు పొడిచిన చంద్రబాబు ప్రభుత్వం

ఆలూరు, మే 24, ప్రభాతవార్త : రెండేళ్లకే చేతులెత్తేసిన సీఎం నారా చంద్రబాబు నాయుడు , మంత్రి నారా లోకేష్.. ఇది మంచి ప్రభుత్వం కాదు.. దద్దమ్మ ప్రభుత్వం!దానాల రానియోజకవర్గ విద్యార్థి విభాగ అధ్యక్షుడు శ్రీ దానాల రాజు మీడియాతో మాట్లాడుతూ హామీలు అమలు చేయలేమని తెలిసి,మోసపూరితమైన హామీలతో అధికారంలోకివచ్చిన ఈ కూటమి ప్రభుత్వం పేద ప్రజలన్నా, పేద ప్రజల పిల్లలయొక్క భవిష్యత్తన్నా, పేద పిల్లలకు ఇంగ్లీష్ మీడియం చదువన్నా నిర్లక్ష్య ధోరణితో ఉంది. వేసవి సెలవులు ముగిసి ఈ విద్యా సంవత్సరం స్కూళ్లు తెరిచే నాటికి పిల్లలు చదువుకోవడానికి అవసరమైన పుస్తకాలు బ్యాగులు, యూనిఫార్మ్స్ ఇవ్వాలి. కానీ ఈ దిక్కుమాలిన ప్రభుత్వం స్కూల్లో తెరిచే నాటికి మేము పుస్తకాలు బ్యాగులు యూనిఫామ్స్ ఇవ్వలేమని చేతులెత్తేసింది.ఈ కూటమి ప్రభుత్వం ఆరు గ్యారెంటీల పేరుతో మోసపో హామీలతో ప్రభుత్వంలోకి వచ్చి రెండువేల పాలనలోనే మాకు పాలించడం చేతకాదని చేతులెత్తేయడం ఈ కుటుంబ ప్రభుత్వం యొక్క నిర్లక్ష్య పాలనకు నిరంకుశ పాలనకు నిదర్శనమని. ఈ కూటమి ప్రభుత్వాన్ని రాబోయే రోజుల్లో బంగాళాఖాతంలో కలిపేయడం కచ్చితం. ఈ రాష్ట్ర ప్రజలు ఈ నియోజకవర్గ ప్రజలు చేతకాని హామీలు, అమలు చేయలేని హామీలు ప్రజలకు ఇచ్చి, పేద ప్రజలను వెన్నుపోటు పొడిచిన ఈ ప్రభుత్వాన్ని గద్దె దించాలని ప్రజలందరినీ కోరుకుంటూ..

23 క్రికెట్ జట్లకు ఉచిత కిట్లు పంపిణీ..

బనగానపల్లె, మే 24, ప్రభాతవార్త: గ్రామీణ ప్రాంత యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించి, వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయాలనే లక్ష్యంతో రాష్ట్ర రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సతీమణి బీసీ ఇందిరా రెడ్డి ఎన్నికల ప్రచార సమయంలో గ్రామీణ యువకులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారు. ఈ క్రమంలో బనగానపల్లె పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో బీసీజేఆర్ వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వివిధ గ్రామాలకు చెందిన 23 క్రికెట్ జట్లకు ఉచితంగా క్రికెట్ కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో ఎంతో ప్రతిభ కలిగిన యువకులు ఉన్నప్పటికీ సరైన ప్రోత్సాహం, క్రీడా సామగ్రి కొరత కారణంగా అనేక మంది యువత వెనుకబడుతున్నారని పేర్కొన్నారు. యువత క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించుకుని శారీరకంగా, మానసికంగా దృఢంగా ఎదగాలని ఆకాంక్షించారు. క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఐక్యత, నాయకత్వ లక్షణాలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. భవిష్యత్తులో కూడా గ్రామీణ యువత అభివృద్ధికి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు తాము ఎల్లప్పుడూ ముందుంటామని హామీ ఇచ్చారు. క్రికెట్ కిట్లు అందుకున్న జట్లలో బనగానపల్లె పట్టణానికి చెందిన 12 జట్లు, రామతీర్థం, ఇల్లూరు కొత్తపేట గ్రామాలకు చెందిన 2 జట్లు, సంజామల మండలంలోని ఆల్వకొండ గ్రామానికి చెందిన ఒక జట్టు, కోయిలకుంట్ల పట్టణానికి చెందిన 2 జట్లు, కోయిలకుంట్ల మండలంలోని పెద్ద కొప్పర్ల గ్రామానికి చెందిన ఒక జట్టు, అవుకు మండలం మంగంపేట తాండా గ్రామానికి చెందిన ఒక జట్టు, కొలిమిగుండ్ల మండలం మీర్జాపురం గ్రామానికి చెందిన 2 జట్లు ఉన్నాయి. స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు, యువకులు, క్రికెట్ జట్ల సభ్యులు పాల్గొని శ్రీమతి బీసీ ఇందిరా రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ప్రతి మనిషికి ఆధ్యాత్మికత ఎంతో అవసరం



డోన్, మే 24, ప్రభాతవార్త : ప్రతి మనిషికి ఆధ్యాత్మికత ఎంత అవసరమని శ్రీమద్ భగవద్గీత ధ్యాన జ్ఞాన సప్త హాన్నీ డోన్ సీనియర్ పిరమిడ్ మాస్టర్ కాసుల రాజశేఖర్ అన్నారు ఆదివారం పట్టణంలోని కెవిఎస్ పార్క్ నందు గీత యోగ సెంటర్ నందు పట్టణ ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ మానవుడిలో స్వార్థం పెరిగి మూఢత్వంతో ధనకాంక్ష పెరిగి సత్యం తెలియక ధర్మం ఆచరించక అధర్మం లో కొట్టుమిట్టాడుతున్నటువంటి ప్రజానీకానికి నేడు ఆధ్యాత్మికత ఎంతో అవసరమని పేర్కొన్నారు సత్యాన్ని తెలిపి ధర్మ మార్గాన్ని చూపి శాంతిని చేకూర్చవలసిన అవశ్యకత ఉన్నది కావున ప్రతి ఒక్కరు ఆధ్యాత్మికత లో పాల్గొంటే మంచి మనశ్శాంతి మంచి బోధనలు మంచి ఆలోచనలు మంచి మార్గంలో నడవడానికి ఆలోచనలు వస్తాయని పేర్కొన్నారు అదేవిధంగా మానవ జీవితంలో అన్వయించు కోవాలి అనే విషయాన్ని గత పది సంవత్సరాల నుండి కులంకషంగా వివరిస్తూ ప్రజలకు మనోధైర్యాన్ని శాంతిని కలిగిస్తున్నట్లు తెలిపారు వారం రోజులుగా కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజలకు మనోరంజకంగా గీత సారాన్ని అందిస్తూ కార్యక్రమం విజయవంతం చేసినట్లు తెలిపారు

సివిల్ వివాదంలో ఆలూరు ఎస్సై జోక్యం తగదు

ఆలూరు, మే 24, ప్రభాతవార్త : సివిల్ వివాదంలో ఆలూరు ఎస్సై జోక్యం తగదని న్యాయవాది హుస్సేన్ సాని తెలిపారు. ఆలూరు కోర్టులో ఉన్న సివిల్ వివాదంలో ఆలూరు ఎస్సై మితిమీరిన జోక్యం చేసుకుంటూ కక్షిదారులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కురుకుంద గ్రామంలో దిద్ది వెంకటేష్ అనే వ్యక్తి అదే గ్రామానికి చెందిన గాజుల బాషపై ఆలూరు కోర్టులో దావా వేశారు. అయితే సదరు సర్వేనెంబర్కు సంబందించిన దస్తావేజులు గాజుల బాషపై కాకుండా వారి తండ్రిపేరు మీద ఉన్నాయి. అయితే వారి తండ్రిని కేసులో పార్టీ చేయకుండా కేవలం గాజుల బాషను మాత్రమే పార్టీ చేసి దిద్ది వెంకటేష్ అనే వ్యక్తి గాజుల భాషపై ఇంజక్షన్ తీసుకున్నాడు. అయితే పోలీసులు ఆదివారం గ్రామంలో నిర్మాణం చేపడుతున్న ఇంటి వద్దకు పోయి పని చేసే కార్మికులను స్టేషన్ కు పిలుచుకుని పోయి రాత్రి వరకు పెట్టుకోవడం మానవహక్కుల ఉల్లంఘన చేస్తున్నారని హుస్సేన్ సాని పేర్కొన్నారు.

జనం కోసం.. జపం..!

(మొదటి పేజీ తరువాయి) :

అతి నమ్మకంలో కూటమి..!
రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు మంచి ఫలితాలు ఇస్తున్నాయన్న అంచనాతో ముందుకు దూసుకెళ్తాంది. అధికారంలోకి వచ్చిన తర్వాత తీసుకున్న నిర్ణయాలు, అమలు చేస్తున్న పథకాలు ప్రజల్లో సానుకూల ప్రభావం చూపుతున్నాయన్న విశ్వాసం ప్రభుత్వ వర్గాల్లో బలంగా కనిపిస్తోంది.అదే సమయంలో ఈ విశ్వాసం ఓవర్ కాన్ఫిడెన్స్ గా మారిందన్న అభిప్రాయం రాజకీయ వర్గాల్లో వినిపి స్తోంది. ప్రత్యేకంగా గ్రామీణస్థాయిలో పరిస్థితులు కూటమిఅంచనా లకు విరుద్ధంగా ఉన్నాయన్న సంకేతాలు వస్తున్నాయి. సంక్షేమ పథకాల అమలు ఉన్నప్పటికీ, వాటి ఫలితాలు సమానంగా అందక పోవడం, స్థానిక సమస్యలు వెంటనే పరిష్కారం కాకపోవడం వల్ల ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోంది. ముఖ్యంగా కిందిస్థాయి నాయకులు, కార్యకర్తలు తమ మాట వినిపించడం లేదన్న భావనతో ఉండటం కూటమికి మైనస్ గా మారే అవకాశాలు ఉన్నాయి.

పట్టు కోసం జనసేన పాకులాట..! : జనసేన పార్టీ కూడా అధికారంలో భాగస్వామిగా ఉండటం వల్ల తన ప్రభావం పెరిగిందన్న నమ్మకంతో ఉంది. కానీ గ్రామీణ స్థాయిలో ఆ ప్రభావం స్పష్టంగా కనబడటం లేదన్న అభిప్రాయం బలపడుతోంది. కూటమిలో సమన్వయం లోపించడం, స్థానిక స్థాయిలో నాయకత్వ విభేదాలు ఉండటం వంటి అంశాలు కూడా జనసేనపై ప్రభావం చూపుతున్నాయి. ఇదిలా ఉండగా జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో దాదాపుగా జనసేన శ్రేణులు కూటమితో సమన్వయంగా ఉండడం. మేడిపండు చందం లాగే ఉందనే విమర్శలు ఉన్నాయి. అధికారంలో కూటమికి టిడిపి (పవర్) పాయింట్గా నిలుస్తుండడంతో జనసేనఅధికార భాగస్వామ్యం లో బాగా వెనుకబడుతున్నామని అసంతృప్తిని ఆ పార్టీ శ్రేణులు సర్వత్రా వ్యక్తం చేస్తున్నట్లు కూడా సమాచారం. ఈ నేపథ్యంలో ప్రజల్లో పట్టు పెంచుకుంటే తప్ప లేకుంటే పార్టీకి అంతగా మనుగడ కూడా ఉండదని నమ్ముతున్న జనసేన సభ్యత్వ నమోదు విషయంలో జనసైనికులు చూపిస్తున్న చొరవ ఆ పార్టీ రాష్ట్ర నాయకత్వానికి నమ్మకాన్ని కలిగిస్తున్నాయి. పరిస్థితి ఇలాగే ఉంటే జనసేన అధికారం సంపాదించడం కష్టమని భావించిన జనసేన నాయకులు ప్రజల్లో పట్టుకోసం సర్వత్రా ప్రయత్నాలు ముమ్మరం చేశారు.

అనుకూల పరిణామాలపై వైసీపీ ఆశలు..! : ఇదే సమయంలో వైసీపీ ఈ పరిణామాలను తనకు అనుకూలంగా మలచుకునే ప్రయత్నంలో నిమగ్నమైంది. ప్రభుత్వం చేస్తున్నది కనిపించే అభివృద్ధి మాత్రమే... ప్రజలకు అందేది పరిమితమే అన్న ప్రచారంతో గ్రామీణ ఓటర్లను ఆకర్షించే ప్రయత్నం చేస్తోంది. కూటమిపై ఉన్న అపనమ్మకాన్ని ఓట్లుగా మార్చుకోవాలని వ్యూహాత్మకంగా ముందుకు సాగుతోంది. జిల్లాలో అన్ని అసెంబ్లీ స్థానాలను కైవసం చేసుకున్న వైసిపి 2024 ఎన్నికల్లో కేవలం రెండు స్థానాలకే పరిమితమైంది. అయినా ఇప్పటికీ జనం తమ వైపే ఉన్నారని నమ్ముతోంది. తాము ఏమీ చేయక పోయినా కూటమి పై ఉన్న వ్యతిరేకత అనుకూలంగా మారుతుందని ఆశపడుతోంది. రాబోయే ఎన్నికల్లో ఓటర్లు తమకు అనుకూలంగానే తీర్పు చెపుతారని ఆశాభావం వ్యక్తం చేస్తోంది. జిల్లా ఈసారి స్థానిక సంస్థల ఎన్నికల్లో రాష్ట్రానికి సూచికగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి. జిల్లాలోని ప్రతి నియోజకవర్గం ప్రత్యేక రాజకీయ పరిస్థితులతో ఉంది. నియోజకవర్గాల్లో అభివృద్ధి కార్యక్రమాలు కొంతవరకు కనిపిస్తున్నప్పటికీ, గ్రామీణ సమస్యల పరిష్కారంలో ఆలస్యం, స్థానిక అసంతృప్తిని పెంచుతోంది. కూటమి నాయకత్వంపై నమ్మకం ఉన్నప్పటికీ, కిందిస్థాయి అసంతృప్తి వైసీపీకి అవకాశంగా మారుతోంది. ఎమ్మిగనూరు నియోజకవర్గం ఎప్పటిలాగే రాజకీయంగా హాట్ స్పాట్ గా మారింది. వైసీపీలో వర్గపోరుకు వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి బుట్టా రేణుకను సైలెంట్ చేసినట్లు సమాచారం. కేవలం బుట్టా ఫౌండేషన్ కార్యక్రమాలు మాత్రమే చేపట్టాలని, పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండాలని, లేదంటే ఇంచార్జ్‌తో కలసి కట్టుగా పనిచేయాలని చెప్పినట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో బుట్టా రేణుక పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటూ సైలెంట్ అయిపోయినట్టు తెలుస్తుంది. దీంతో కూటమి, వైసీపీ మధ్య నేరుగా పోటీ కనిపిస్తోంది. స్థానిక నాయకుల మధ్య విభేదాలు కూటమికి ఇబ్బంది కలిగించే అవకాశం ఉంది. పార్టీ కంటే స్థానిక నాయకుల ప్రభావం ఎక్కువగా ఉండటం వల్ల ఫలితాలు ఊహించలేనివిగా మారే అవకాశం ఉంది. అసంతృప్తి ఓట్లుగా మారితే వైసీపీకి లాభం కలగొచ్చు అని విశ్లేషకులు భావిస్తున్నారు. నమ్మకమే ఫలితం..! ఈసారి స్థానిక సంస్థల ఎన్నికలు కూటమి ప్రభుత్వానికి అసలు పరీక్షగా మారనున్నాయి. అభివృద్ధి, సంక్షేమంపై ఉన్న నమ్మకం ఓట్లుగా మారుతుందా..? లేక గ్రామీణ స్థాయిలో పెరుగుతున్న అపనమ్మకం ఫలితాలను తారుమారు చేస్తుందా..? అన్నది చూడాలి. జనసేనకు ఇది తన రాజకీయ స్థాయిని నిరూపించుకునే అవకాశం కాగా, వైసీపీకి ఇది తిరిగి పట్టు సాధించే కీలక దశగా మారింది. మొత్తానికి... ఈ ఎన్నికలు కేవలం అధికార పోరు కాదు... ప్రజలు ఎవరిని నమ్ముతున్నారన్నది తేల్చే పల్లె తీర్పు అని విశ్లేషకులు స్పష్టం చేస్తున్నారు.

కూటమి ప్రభుత్వం పార్టీలకు అతీతంగా రైతుల జొన్న పంట కొనుగోలు చేస్తుంది

గడివేముల, మే 24, ప్రభాతవార్త; పార్టీలకు అతీతంగా గడివేముల మండలంలోని రైతులు పండించిన జొన్న పంటను కూటమి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు

చేయడం జరిగిందని టీడీపీ నేతలు, మాజీ ఎంపీపీ శ్రీనివాసరెడ్డి, మండల కన్వీనర్ పంట దిలీప్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారంనాడు బూజునూరు గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టీడీపీ నాయకులు వంగాల శ్రీనివాసరెడ్డి, పంట దిలీప్‌కుమార్‌రెడ్డిలు మాట్లాడారు. దాదాపు ఇప్పటివరకు 11 వేల టన్నుల జొన్న పంటను గడివేముల మండల రైతుల నుంచి కొనుగోలు చేసిందని, మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి వైసీపీ నాయకుల జొన్నలను కొనుగోలు చేయడం లేదని, కేవలం టీడీపీ పార్టీకి సంబంధించిన రైతుల జొన్న పంట మాత్రమే కొనుగోలు చేస్తున్నారనడం అవాస్తవమన్నారు. మండలంలో 9500 టన్నులు మాత్రమే అలార్ట్ చేస్తే దాదాపుగా 11,700 టన్నుల జొన్న పంటను కొనుగోలు చేయడం జరిగిందని, అలాగే క్వింటాకు 3700 మద్దతు ధర ఇవ్వడం జరిగిందని, ఎన్నడూ లేనివిధంగా రైతులు తమ పంటను దిగుమత్తి చేసిన వెంటనే 24 గంటల నుంచి 48 గంటల్లోనే రైతులకు వారివారి ఖాతాల్లో నగదు జమ చేయడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం రైతుల పక్షపాతి తప్పా, రాజకీయాలకు, పార్టీలకు అతీతంగా ప్రతిఒక్క రైతు పండించిన జొన్న పంటను కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి దృష్టికి మండలంలో ఇంకా జొన్న పంట రైతుల వద్ద ఉందని, మరింత చొరవ తీసుకుని రైతుల జొన్న పంటను కొనుగోలు చేయాలన్న విషయం తెలియజేయగా మండలంలో ఇంకా 5 వేల టన్నుల జొన్నల కొనుగోలుకు మంత్రితో, జిల్లా కలెక్టర్‌తో చర్చించడం జరిగిందన్నారు. మిగిలిన పంటను కూడా కొనుగోలు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి తెలిపారన్నారు. అలాగే కూటమి ప్రభుత్వం హయాంలోనే నీటి సంఘం అధ్యక్షుల పర్యవేక్షణలో రైతులకు ఆయకట్టు రోడ్లు, పొలాలకు రస్తాలు వేయడం జరిగిందన్నారు. రంగులు చల్లని పార్టీ ఏదైనా ఉంది అంటే అది వైసీపీ పార్టీ మాత్రమేనని టీడీపీ పార్టీ కాదన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పంట దిలీప్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎంపీపీ వంగాల శ్రీనివాసరెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ దేశం సత్యనారాయణరెడ్డి, నీటి సంఘం అధ్యక్షులు పంట రామచంద్రారెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, ఎస్‌ఏ రఫీక్, షణ్ముఖరెడ్డి, దేశం రమణారెడ్డి, జయంత్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, గిరిబాబు, సుభద్రమ్మ, వడ్డు లక్ష్మీదేవి, హైమావతమ్మ, నారాయణరెడ్డి, కృష్ణమాచారి, కంది శ్రీనివాసులు, కొరపోలూరు జయన్న, గ్రామాల టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాజధానిపై ఉన్న ప్రేమ మాపై లేదా..!?

: నీటి ముంపు భాధితులు

నందికొట్కూరు,మే 24,ప్రభాతవార్త: రాజధాని కోసం భూములు ఇచ్చిన రైతులకు భూమికి భూమి కౌలు అభివృద్ధి చెందిన ప్లాట్స్ పొందుతున్న వారిపై ఉన్న ప్రేమ మాపై లేదా అంటూ శ్రీశైలం ప్రాజెక్టు నీటి ముంపు భాధితులు ప్రశ్నించారు. ప్రాజెక్టు కోసం సర్వస్వం ఇచ్చేసిన మాది త్యాగం కాదా అంటూ వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం స్థానిక ఎన్జీవో భవనం వద్ద 98జీవో ప్రకారం న్యాయం చేయాలని చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 60 రోజులకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ప్రభుత్వంపై ఎలాంటి భారం పడని రిటైర్డ్ లష్కర్ పోస్టులను కోరుతున్నామని 205 పోష్ట/లలో రిప్లేస్ చెయ్యడానికి ప్రభుత్వం కాలయాపన చేస్తు ముంపు భాధితుల పట్ల నిర్లక్ష్య వైఖరి అవలంభిస్తున్నదని వారు తెలిపారు. జయన్న, నారాయణ, పటాన్‌బాష, జమ్మన్న, నాగేంద్రుడు పాల్గొన్నారు.

పది రోజులుగా వెలగని వీధి ధీపాలు

తుగ్గలి, మే 24,ప్రభాతవార్త: మండల పరిధిలోని జొన్నగిరి గ్రామంలో వీధిలైట్లు వెలగక పోవడంతో ఎస్సీ కాలనీవాసులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. గత పది రోజులుగా ఎస్సీ కాలనీలో వీధి దీపాలు పూర్తిగా నిలిచిపోయాయని స్థానికులు వాపోతున్నారు. దీంతో సూర్యాస్తమయం అయిందంటే చాలు కాలనీ మొత్తం చీకట్లోకి జారుకుంటుంది. అధికారులు ఈ సమస్యను పూర్తిగా గాలికి వదిలేశారని స్థానికులు తీవ్రంగా మండిపడుతున్నారు. పది రోజులుగా వీధిలైట్లు లేక పోవడంతో రాత్రుల యందు విషపురుగులు, తిరుగుతూ ఇళ్ళలోకి వస్తున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైన విధ్యుత్ అధికారులు,పంచాయితీ అధికారులు స్పంధించి వెంటనే కాలనీలో వీధి దీపాలు ఏర్పాటు చేయాలని వారు కోరారు.

చిన్నారి వైద్యానికి రూ.20 ఆర్థిక సహాయం

తుగ్గలి,మే 24,ప్రభాతవార్త: రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి హైదరాబాద్‌లోని వాసవి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పెరవలి గ్రామానికి చెందిన శేఖర్ కుమార్తె శ్రీవెన్నెల జనసేన, టిడిపి నాయకులు కొండంత అండగా నిలిచారు. ఈ విషయం తెలుసుకున్న తుగ్గలి మండలం చిన్నజొన్నగిరి గ్రామానికి చెందిన జనసేన యువ నాయకుడు

చెక్కరాజు, టిడిపి నాయకుడు ఎడవెల్లి వేనన్నలు ఆసుపత్రికి వెళ్ళి చిన్నారిని పరామర్శించారు. పాప ఆరోగ్య పరిస్థితని వైద్యులను అడిగి తెలుసుకొని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. చిన్నారి వైద్య ఖర్చులు నిమిత్తం ఇద్దరు నాయకులు చెరో రూ.10 వేలు చొప్పున నగదు ఆర్థిక సహాయం అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. చిన్నారి శ్రీలీల త్వరగా కోలుకోవాలని వారు ఆకాక్షించారు.

దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కొనసాగించాలి

మంత్రాలయం, మే 24, ప్రభాతవార్త; దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కొనసాగించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని డా.బి.ఆర్.అంబేద్కర్ భవన సాధన కమిటీ చైర్మన్ కదిరికోట ఆదెన్న, దళిత రచయితల సంఘం (దరసం) వ్యవస్థాపక అధ్యక్షులు ఆరేకంటి భాస్కర్‌లు కోరారు. ఆదివారం వారు మంత్రాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ షెడ్యూల్ కులాలకు చెందిన వారు మతం మారినంత మాత్రాన వారి సామాజిక పరిస్థితులు హోదా ఎక్కడ మారదని స్పష్టం చేశారు. ఎస్సీలు మతం మారితే రిజర్వేషన్లు పొంద లేరని, ఎస్సీ హోదా ఉండదని సుప్రీంకోర్టు తీర్పు చెప్పడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. కుల వ్యవస్థ ఉన్నంతకాలం సామాజిక గుర్తింపులో అంతరాలు ఆర్థిక అసమానతలు, కుల వివక్ష కొనసాగుతూనే ఉంటాయన్నారు. కులం, కుల వివక్ష ఉన్నంతకాలం ఎస్సీ, ఎస్టీ ఇతరులకు రిజర్వేషన్లు అమలు చేయాల్సిందేనని స్పష్టం చేశారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 25 ఏదైనా మతాన్ని, దైవాన్ని పూజించుకునే హక్కు, ప్రచారం చేసుకునే హక్కు కల్పించిందని గుర్తు చేశారు. అగ్రకులాలు, ఎస్టీలు మతం మార్చుకుంటే వారి కులం అలాగే పరిగణించబడుతుందని మాల మాదిగలు క్రైస్తవ మతం మార్చుకుంటే బీసీ (సీ)లుగా పరిగణించడం ఎంతవరకు సమంజసమన్నారు. 5 శాతం ఉన్న అగ్రవర్ణాలకు ఈబీసీ కోటా కింద రిజర్వేషన్లు పొందుతుంటే ఎస్సీలను ఎస్సీ హోదా లేకుండా ఉండాలని కోరడం ఇంతకంటే దారుణం మరొకటి లేదన్నారు. ఎస్సీలకు మతంతో సంబంధం లేకుండా రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. మత స్వేచ్ఛను హరిస్తున్న 1950 ప్రెసిడెన్షియల్ ఆర్డర్‌ను రద్దు చేయాలని లేకుంటే సవరణ చేయాలని డిమాండ్ చేశారు. 1956లో సిక్కుమతంలో ఉన్న దళితులను 1990లో బౌద్ధమతంలో ఉన్న దళితులను ఎస్సీలుగా కొన సాగించినప్పుడు క్రైస్తవ ఇస్లాం మతాలలో ఉన్న దళితులు ఏ పాపం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు తీర్పును పున: సమీక్షించి రాజ్యాంగ బెంచ్‌కు పంపాలని కోరారు. పాస్టర్ చింతాడ ఆనంద్ వర్సెస్ ఆంధ్రప్రదేశ్ కేసులో సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినందున రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కొనసాగించాలని అసెంబ్లీ తీర్మానం చేసి పార్లమెంటులో చట్టబద్ధత కల్పించేలా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గంజహళ్లి మహదేవ్ మాదిగ, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) నాయకులు సప్పోగు తిమ్మన్న తదితరులు పాల్గొన్నారు.

ధైర్యంగా ఉండాలి

– టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు చూడి ఉలిగయ్య

మంత్రాలయం, మే 24, ప్రభాతవార ; మండలంలోని మాలపల్లి గ్రామంలో టీడీపీ నాయకులు డీలర్ లక్ష్మయ్య గారి తల్లి గత వారం రోజుల క్రితం మృతిచెందారు. విషయం తెలుసుకున్న టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు చూడి ఉలిగయ్య ఆదివారం

గ్రామానికి చేరుకున్నారు. బాధితా కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ధైర్యంగా ఉండి ముందుకు సాగాలని కుటుంబ సభ్యులకు ధైర్యం కలిగించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు లక్ష్మయ్య, చంద్ర, లక్ష్మీకాంత్, తిమ్మేష్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

బక్రీద్‌ను శాంతియుంతంగా జరుపుకోవాలి

కొత్తపల్లి, మే 24, ప్రభాతవార్తః త్యాగానికి, భక్తికి మరియు సోదరభావానికి ప్రతీక అయిన బక్రీద్ పర్వదినాన్ని శాంతి యుతంగా జరుపుకోవాలని కొత్తపల్లి ఎస్ఐ జయశేఖర్ ముస్లిం మత పెద్దలకు తెలిపారు. ఆయన ఆదివారం



మండల కేంద్రం కొత్తపల్లి పోలీస్‌స్టేషన్ నందు బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లీం మతపెద్దలతో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మతసామరస్యానికి ప్రతీక అని, అందరి సహకారం వల్ల సాధ్యమయిందని, ఇలాంటి సహకారాన్ని కొనసాగించాలన్నారు. ఏవరి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా హింసకు తావులేకుండా బక్రీద్ పండుగను అన్ని మతాల వారు పరస్పరం సహకరించుకొని సోదరభావంతో పండుగ జరుపుకోవాలన్నారు. బక్రీద్ పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా జరుపుకోవాలన్నారు. ఏదైనా సమస్యలుంటే తమదృష్టికి తేవాలని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ముస్లీం మతపెద్దలు పాల్గొన్నారు.

గొడ్డలి పార్టీ ప్రజాస్వామ్యానికి హానికరం

గోనెగండ్ల, మే 24, ప్రభాతవార్త : గొడ్డలి పార్టీ(వైసీపీ) ప్రజాస్వామ్యానికి హానికరం అని ఆ పార్టీని ఇక ప్రజలు చమరగీతం పాడిసాగనంపాలని రాష్ట్ర కురువ కార్పోరేషన్ డైరెక్టర్ రామకృష్ణ అన్నారు.ఆదివారం ఆయన మాట్లాడుతూ గతంలో గొడ్డలి పార్టీ హాయంలో ప్రజాసా వ్యమ్యం ఖూనీ అయిందని వచ్చే స్థానిక ఎన్నికలలో ఆ పార్టీని ప్రజలు నమ్మరాదని హితవు పలికారు. మాయమాటలు చెప్పి ఓట్ల కోసం ప్రజల దగ్గరకు వచ్చేందుకు ముందుస్తు ప్రణాళికలు తయారు చేసుకొని పథకం ప్రకారం వస్తున్నారని ఆయన గుర్తు చేశారు.గత ఐదేళ్ల పాలనలో గొడ్డలి పార్టీ రాష్ట్రంలోని ప్రతి వ్యవస్థను నాశనం చేశాయని తెలిపారు.ఆపార్టీ నాయకులు హత్యలు, దౌర్జన్యాలు, దోపిడిలు, చేయడం దొచినంత దోచుకోవడం పరిపాటిగా మారిందన్నారు.ప్రజలను నమ్మించేందుకు అపద్దాలను ప్రచారం చేయడం ఆ పార్టీ నాయకులకు వెన్నెతో పెట్టిన విద్య, అన్నారు. కుల, మత రాజకీయాలను రెచ్చగొట్టి లబ్ది పొందడం ఆ పార్టీ నాయకులకే చెల్లుతుందన్నారు. గత ఐదేళ్ల ప్రజలకు, ఉద్యోగులకు,నిరోద్యోగులకు,యువతకు నరకం చూపి ఒచి నేడు నీతి వాఖ్యాలు చెప్పడం దారుణం అన్నారు. ఇక జగన్ చెప్పే మాటలు విని మోసపోయే స్థితిలో ఏపి ప్రజలు లేరని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సంజన్న, యాకోబు, టీడీపీ నాయకులు సీమోను, లోకేష్, చిన్ననేలటూరు నాగన్న, టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులకు విలువలతో కూడిన విద్య అవసరం

పగిడ్యాల, మే 24,ప్రభాతవార్త : విద్యార్థులకు విలువలతో కూడిన విద్య అవసరమని గ్రంథాలయ అధికారిణి కే.మద్దమ్మ అన్నారు. స్థానిక గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారిణి అధ్వర్యంలో ఆదివారం వేసవి విజ్ఞాన శిభిరము నిర్వహించారు. గ్రంథాలయ అధికారిణి మాట్లాడుతూ విద్యార్థులకు క్రమశిక్షణ మంచి విలువలతో కూడిన విద్య అవసరమన్నారు.ఎందుకంటే నేటి బాలబాలికలే రేపటి భారత పౌరులని మంచి పౌరులుగా ఉండాలంటే క్రమశిక్షణ అవసరమన్నారు. విద్యార్థులు "పంచతంత్ర" " కథలలో "మిత్రలాభము" అనే కథను విద్యార్థులచేత చదివించి భావమును గ్రంథాలయ అధికారిణి వివరించారు. విద్యార్థులకు చాక్లెట్స్, బిస్కెట్స్ గ్రంథాలయ అధికారిణి అందజేశారు. విద్యార్థులు క్యారమ్స్, చెస్, రింగ్ ఆటలు ఆడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ ప్రథమిక పాఠశాల, హైస్కూలు విద్యార్థులు పాల్గొన్నారు.

జిల్లాలో ముమ్మరంగా కార్డెన్ అండ్ సెర్చ్ అపరేషన్‌లు

నంద్యాల, మే 24, ప్రభాతవార్తప్రతినిధి : నంద్యాల జిల్లా వ్యాప్తంగా నేరాలను ముందస్తుగా గుర్తించి అరికట్టెందుకు ప్రజల్లోభద్రతావాతావరణముమరింత బలపరచేందుకు నంద్యాల జిల్లా యస్‌పి సునీల్ షేరాన్ అదేశాల మేరకుజిల్లాలోపలు పోలీసు స్టేషన్‌ల పరిదిలెట కార్డెన్ అండ్ సెర్చ్ శనివారము అర్ధరాత్రి , అదివారము తెల్లవారుజాము వరకు ముమ్మరంగా నిర్వహించారు. ప్రతి ప్రాంతములో పోలీసుల సాన్నిద్యం స్పష్టంగా కనిపించేలా ముఖ్యంగా మరకద్రవ్యాలు (డ్రక్) నియంత్రణ కొరకు ఈతనికీలు చేపట్టడముజరిగిందని పోలీసులు చెబుతున్నారు,.ఇందు బాగంగా అనుమానస్పద వ్యక్తుఉలు రైడీషీటర్లు నేర చరిత్ర గల వారి ఇళ్ల పరిసర ప్రాంతాల్లో తనికీలు చేయడము జరిగింది.ఈ తనికీల్లోసరైన దృవపత్రాలు లేనిపలు మోటారు బైకులు అటోలు స్వాదీనము చేసుకోవడముతో నపాటు నాటు సారాయి అక్రమ మద్యం స్వాదీనము చేసుకెని కేసుల నమోదులు చేయడము జరిగిందని యస్‌పి కార్యాలయం ఒక ప్రకటలు తెలిపారు..కార్యాలయం తెలిపిన వివరాల మేరకు ఈ అపరేషన్‌లో బాగంగా సమస్యాత్మక ప్రాంతాల్లో గ్రామాల్లో పోలీసులు క్షుణంగా తనికీలు నిర్వహించారు. ఇందులో జిల్లాలోని వెలుగోడు పోలీసుస్టేషన్ పరిదిలో రేగడగూడురు గ్రామంలో నందికోట్కూరు టౌన్ పరిదిలోని లంబాడీ తండా నందు జూపాడుబంగ్లా పోలీసు స్టేషన్ పరిదిలోనితుడిచెర్ల గ్రామంలో యన్ రాచర్ల పోలీసు స్టేషన్ పరిదిలోని సీతమ్మతండా గ్రామం నందు పోలీసులు ప్రత్యేక బలగాలతో ప్రతి ఇల్లు వాహనాలను క్షుణంగాతనికీ చేసి కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహించినట్లుయస్‌పి కార్యాలయం ఒకప్రకటలో తెలిపారు.

రామాయణ, బారతములు సమాజానికి మార్గదర్శకాలు

కోవెలకుంట్ల, మే 24, ప్రభాతవార్త : మన పురాణాలు రామాయాణం బారతం సమాజదానికి దిక్చుచి లాంటివని మాజీ రాజ్యసభ సభ్యులు నర్రెడ్డి తులశిరెడ్డి అన్నారు. సంజామల మండలంల పేరుసోమల గ్రామంలో రాంమోహన్‌స్వామి అద్వర్యంలో జరుగుత్నుఉత్స వాల చివరి రోజు అదివారము డాక్టరు తులశిరెడ్డి పాల్గొని స్వామి అశిస్సులు పొందారు. ఈసందర్బముగా బనగానపల్లె కాంగ్రెస్ పార్టి ఇంచార్జి తులశిరెడ్డిఘనంగా అహ్వానించారు.అనంతరము శాలువ కప్పి సన్మానించారు. అయన మాట్లాడుతు రామాయం,. బారతము మన సమాజానికి దిక్చుచీ లాంటివని చెప్పారు.

డ్రోన్ కెమెరాలతో మందుబాబులపై నిఘా

– ఎస్ఐ హరిత

మద్దికెర, మే 24, ప్రభాతవార్త; మండలంలోని వివిధ ప్రాంతాల్లో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న మందు బాబులపై నిఘా పెట్టినట్లు ఎస్ఐ హరిత ఆదివారం తెలిపారు. పంట పొలాలు, పాఠశాల ఆవరణలో, బహిరంగ ప్రదేశాల్లో ఎక్కడైనా మద్యం సేవించినట్లు డ్రోన్ కెమెరాలలో కనిపిస్తే భారీ జరిమానా విధించి కేసులు నమోదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

టీడీపీ కార్యకర్త మృతి పట్ల నివాళి

మంత్రాలయం, మే 24, ప్రభాతవార్త; మండలంలోని మాధవరం గ్రామంలో ఆదివారం టీడీపీ కార్యకర్త హరిజన పుట్టుగడ్డ తిమ్మన్న(77) మృతి చెందారు. విషయం తెలుసుకున్న మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి సోదరుడు మాధవరం మాజీ సర్పంచ్ ఎన్.రాఘవేంద్రరెడ్డి ఆదివారం గ్రామానికి చేరుకున్నారు. హరిజన పుట్టుగడ్డ తిమ్మన్న మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. కుటుంబానికి పార్టీ తరపున పూర్తి అండగా ఉంటామని, ఏ అవసరం వచ్చినా తమ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని భరోసానిచ్చారు. నివాళులు అర్పించిన వారిలో గ్రామపెద్దలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

రైళ్లపై రాళ్లు వేస్తే కేసులు నమోదు చేస్తాం

– రైల్వే ఏఎస్ఐ ఎన్.రాజేంద్ర

ఆదోనిలీగల్, మే 24, ప్రభాతవార్త; కదిలే రైళ్లపై ఎవరైనా రాళ్లు వేస్తే కేసులు నమోదు చేస్తామని రైల్వే ఏఎస్ఐ ఎన్.రాజేంద్ర హెచ్చరించారు. ఆదివారం సాయంత్రం మండలంలోని చిగిలి, నగరూరు గ్రామాల్లోని ప్రజలతో ఆయన సమావేశమై మాట్లాడారు. రైళ్లపై రాళ్లు విసరవద్దని, రైలు పట్టాల వద్ద పశువులు గానీ, గొర్రెలను గానీ మేప వద్దన్నారు. పశువులు, గొర్రెలను పట్టాల వద్ద మేపడం వల్ల రైలు ప్రమాదాలు జరిగి ప్రాణ నష్టం సంభవించే ప్రమాదం ఉందన్నారు. రైల్వే చట్ట ప్రకారం శిక్షార్హులవుతారన్నారు. రైల్వే ఆస్తులు కాపాడాలని అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌పీఎఫ్ హెడ్‌కానిస్టేబుల్ శ్రీనివాసులు, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

నేడు కొత్తపల్లికి ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు రాక

మద్దికెర, మే 24, ప్రభాతవార్త; మండలంలోని కొత్తపల్లి గ్రామానికి పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు సోమవారం రానున్నట్లు తహసీల్దార్ గుండాల నాయక్ ఆదివారం తెలిపారు. ఎంఎస్ఎంఈ పార్క్ప్రారంభానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరవు తారన్నారు. ఉదయం 10 గంటలకు హాజరవు తారని, వివిధశాఖల అధికారులందరూ తప్పనిసరిగా పాల్గొనాలని ఆదేశించారు.

జిల్లా కురువ సంఘం కార్యవర్గ ఎన్నిక ఏకగ్రీవం

నంద్యాల టౌన్, మే 24, ప్రభాతవార్త : నంద్యాల కురువ సంఘం అద్యక్షులుగా కైప విజయకిరణ్ ఏకగ్రీవముగా ఎన్నిక అయ్యారు. అదివారము పాన్ ఫంక్షన్ హాలు నందు జిల్లా కురువసంఘం కార్యవర్గ ఎన్నికల కార్యక్రము నిర్వహించారు. ఈఎన్నికల ఏపి రాష్ట్ర కురుబకురుమ కార్పరేసన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప కురువ సంఘం కర్నూలు జిల్లా పరిషత్

చైర్మన్ మాజీ అద్యక్షులు బత్తిన వెంకటరాముదు రాష్ట్ర ఉపాద్యాక్షులు సంకల శ్రీరాములు సహాయ కార్యదర్శి జిమహేంద్రఅద్వర్యంలో నిర్వహించారుఇందులో జిల్లా సంఘం అద్యక్షులు గా విజయకిరణ్ ఉపాద్యక్షులు పోతురాజు యుగందర్ ప్రసాదు పాలమర్రి పరమేశ్వరుడు ప్రదాన కార్యదర్శిగా వంక నాగరాజు, వర్కింగ్ ప్రసిడెంట్ కురువ సాంబశివుడు, గౌరవాద్యక్షులుగా చిక్కెం బాలవుశేని కురవ గిడ్డయ్య, అదేవిదముగా ఈ రోజు నంద్యాల పట్నంలో కురువ సంఘ అద్వర్యంలో పదవ తరగతి లో మరియు ఇంటరులో అత్యత్త మార్కులు సాదించిన విద్యార్థులకు ప్రతిబా పురస్కారాలు ప్రదానం చేశారు.

ఘనంగా ముగిసిన సుదాకరు సమ్మర్ ప్రీమియం లీగ్

నంద్యాల క్రైమ్, మే 24, ప్రభాతవార్త : నంద్యాల పట్టణంలో సుదాకరు సమ్మర్‌ప్రీమియర్ లీగ్ మ్యాచ్ ఘనంగా ముగిసింది. విజేతలకు జఎనసేన నాయకులు పిడతల సుదాకరు బహుమతులను అలాగే షీల్డులను అందించారు. ఇందులో మొదటి బహుమతిగా రూ 50వేల గులచుకున్న చాబోలు యునైటెడ్ టైగర్స్ టీంకు అందించారు. అలాగే రెండవ మభుమతి రూ 30వేలు పియస్ 11యస్‌టీంకు అందించారు. మూడవ బహుమతి రూ 20 శివ 11యస్‌కు టీంకు అందించారు. నంద్యాలలో ఈనెల 11 నుండి ప్రారంభమైన మ్యాచ్ నేటితో ముగిశాయి ఈ బహుమతులఎను యన్‌యండి ఫయాజ్ పిడతల సుదాకరులు అందించారు.

25 నుంచి టెన్త్ క్లాస్ సప్లిమెంటరీ పరీక్షలు

హొళగుంద, మే 24, ప్రభాతవార్త; మండలంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పదో తరగతి పరీక్ష రాసి ఫెయిల్ అయిన విద్యార్థులకు ఈనెల 25వ తేదీ నుంచి సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఎంఈఓలు సుధారాణి, పి.కబీర్‌సాబ్ తెలిపారు. ఈమేరకు మండలకేంద్రమైన హొళగుందలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని ఆదివారం వారు పరిశీలించారు. పరీక్షా కేంద్రంలో డెస్కులు, తాగునీటి వసతి మొదలైన సౌకర్యాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. మొత్తం 349 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు. ఈసారి విద్యార్థులు పరీక్షలు బాగా రాసి ఉత్తీర్ణులు కావాలని ఆకాంక్షించారు.

బక్రీద్ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలి

మహానంది, మే 24, ప్రభాతవార్తః బక్రీద్ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని మహానంది ఎస్ఐ రాంమోహన్‌రెడ్డి కోరారు. ఆదివారం మహానంది పోలీస్‌స్టేషన్ అవరణలో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ శాంతియుతంగా పండుగలను నిర్వహించు కోవాలన్నారు. మతసామరస్యానికి భంగం వాటిల్లకుండా ఈనెల 28న బక్రీద్ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని ముస్లింలకు విజ్ఞప్తి చేశారు. సాంప్రదాయాల నుండే చట్టాలు వచ్చాయని తెలిపారు. సోషల్ మీడియాను వేదికగా చేసుకొని కుల, మతాల మధ్యలో విభేదాలు సృష్టించే విడియోలు, ఫోటోస్ పెడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పండుగల సందర్భంగా సోషల్ మీడియాలో వచ్చే ఎలాంటి వదంతులను నమ్మకుండా బాధ్యతాయుతంగా వ్యవహారించాలని, ప్రజలు కూడ పోలీసులకు సహకరించాలని ఎస్ఐ సూచించారు. ఎవరైనా చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం నేరమన్నారు.

ఆటో బోల్తా.. ముగ్గురికి గాయాలు..

కొలిమిగుండ్ల, మే 24, ప్రభాతవార్తః కొలిమిగుండ్ల మండల పరిధిలోని బెలుం గృహల వద్ద ఆటో బోల్తాపడి ముగ్గురికి గాయాలు అయ్యాయి. వీరు బెలుం గ్రామానికి చెందిన దాసన్న, నారాయణమ్మ, కొలిమిగుండ్ల గ్రామానికి చెందిన రాజులు కొలిమిగుండ్ల చర్చికి వస్తుండగా ప్రమాదం చోటుచేసుకుంది. చికిత్స నిమిత్తం 108 ద్వారా అవుకు ప్రభుత్వాసుపత్రికి తరలించగా అక్కడి నుండి దాసన్న, నారాయణమ్మను మెరుగైన చికిత్స కోసం నంద్యాలకు తరలించినట్లు 108 పైలెట్ పవన్ గోపాల్, టెక్నీషియన్ రవిలు తెలిపారు.

క్రికెట్ బెట్టింగ్ సైబర్ నేరస్తులు పైన సదస్సు..

పత్తికొండ, మే 24, ప్రభాతవార్తః ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమం శాంతి భద్రతల పైన ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు, హోసూర్ గ్రామంలోని పెద్దల సమక్షంలో ఒక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించాను. ఈ కార్యక్రమంలో ।జులీలీ మోసపూరిత కాల్స్, మహిళలపై నేరాలు, మాదకద్రవ్యాల నివారణ చర్యలు, సైబర్ నేరాలు, క్రికెట్ బెట్టింగ్, అక్రమ కార్యకలాపాలు ప్రజల భద్రతా చర్యల గురించి అవగాహన కల్పించబడింది. నేర నివారణ చర్యలు, ఫిర్యాదు చేసే విధానాలు శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజల సహకారం యొక్క ప్రాముఖ్యత గురించి పాల్గొన్నవారికి వివరించబడింది.



04 page 25_04 page 25.qxd 24-05-2026 PM 10:58 Page 1

ప్రమాదవశాత్తు మృతి చెందిన విద్యుత్ సూఫర్ వైజర్ చౌడప్ప

- చిత్తూరు జిల్లా రామకుప్పం జౌకుపల్లి గ్రామవాసిగా గుర్తింపు
- చౌడప్పపోస్టుమార్టం అనంతరం శవం బందువులకు అప్పగింత
- కుమారుడి ఫిర్యాదుమేరకు కేసునమోదు చేసిన ఎస్ఐ నరేంద్ర

పగిడ్యాల, మే 24,ప్రభాతవార్త :

నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం మూర్వకొండ సమీపంలోని శ్రీశైలం నీటిముంపు ప్రాంతంలోని పుల్లోతు బింగల తిప్పవద్ద ఫవర్గ్రిడ్ టవర్ నిర్మాణం పనులు జరుగుతున్న నేపథ్యంలో శుక్రవారం సాయత్రం విద్యుత్ తీగలకు స్పేసర్ డాంపర్ను బిగిస్తుండగా 60 మీటర్ల ఎత్తు నుండి ఎలక్ట్రికల్ పనులు పర్యవేక్షిస్తున్న సూపర్ వైజర్ చౌడప్ప (49) పై పడటంతో తలపగిలి తీవ్ర రక్తగాయంతో పడివున్న చౌడప్పను గమనించిన తోటి వర్కర్లు నందికొట్కూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరిశీలించి మృతి చెందినట్లు నిర్ధారించారు. భౌతికకాయాన్ని శుక్రవారం రాత్రి మార్చురీలో భద్రపరిచారు. ప్రమాదవశాత్తు మృతి చెందిన చౌడప్ప చిత్తూరు జిలా ్ల కుప్పం పరిధిలోని రామకుప్పం మండలం జౌకుపల్లి గ్రామ నివాసిగా గుర్తించారు. చౌడప్పకు భార్య జీవ, సంగీత, కుమారుడు సంతోష్కుమార్ ఉన్నారు. చౌడప్ప మృతిచెందినట్లు కుటుంబసభ్యులకు సమాచారం తెలియడంతో కన్నీరుమున్నీరయ్యారు. శనివారం సంఘటనా స్థలాన్ని ముచ్చుమర్రి ఎస్ఐ నరేంద్ర సిబ్బందితో మృతుడి కుటుంబసభ్యులకు పరిసరప్రదేశాలను చూపించారు. సంఘటన ఎలా జరిగిందనీ సిబ్బందితో ఎస్ఐ ఆరాతీశారు. ఎల్ఎన్టి కంపెనీ అనంతరం పురం జిల్లా తాడిపత్రి నుండి తెలంగాణ రాష్ట్రం రంగారెడ్డి జిల్లా కందుకూరు వరకు పవర్గిడ్ టవర్ నిర్మాణం పనులు మూర్వకొండ సమీపంలోని శ్రీశైలం నీటిముంపు ప్రాంతంలో పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఈ సంఘటన జరగడంపట్ల పొలాల్లో పనిచేస్తున్న రైతులు విచారం వ్యక్తం చేశారు. చౌడప్ప భౌతికకాయానికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబసభ్యులు అప్పగించామనీ మృతుడి కుమారుడు సంతోష్కుమార్ ఫిర్యాదు మేరకు శనివారం సాయంత్రం కేసునమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ముచ్చుమర్రి ఎస్ఐ నరేంద్ర తెలిపారు.

టిడిపి మాజీ కౌన్సిలర్ మారుతి మృతి.

: తెలుగుదేశం పార్టీకి తీరని లోటు.
: కన్నీటి పర్వతమైన టిడిపి జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ

ఆదోని మే 24 ప్రభాతవార్త :

పట్టణంలోని ఇంద్ర నగర్ కాలనీకి చెందిన టిడిపి మాజీ కౌన్సిలర్ మారుతి మృతి పార్టీకి తీరనిలోటని కన్నీటి పర్వతమైన తెలుగుదేశం పార్టీ కర్నూలు జిల్లా అధ్యక్షురాలు గుడిసే కృష్ణమ్మ మారుతి మృతి తెలుగుదేశం పార్టీకి తీరని లోటు అని అన్నారు. అదేవిధంగా ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి.మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు. తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు మారుతి నాయుడు పలువురు నాయకులు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ మారుతి పార్టీ అభివృద్ధి. ప్రజాసేవకు ఎన్నో సంవత్సరాల పాటు అంకితభావంతో పని చేశారని ఆయన సేవలను పార్టీ ఎప్పటికీ మరువదు అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ ముందుండే నాయకుడిగా మారుతి ప్రజల మనసులో చిరస్థాయిగా నిలిచిపోతారని తెలిపారు. మారుతి అకస్మాతిక మరణ వార్తను నాయకుల తీవ్రత దిగ్భ్రాంతికి గురిచేసిందని పేర్కొన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కష్టకాలంలో పార్టీ అండగా ఉంటుందని భరోసాని ఇచ్చారు. మారుతి ఆత్మశాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నామన్నారు.

నేడు నగరపాలకలో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ

- నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు

కర్నూలు మున్సిపల్, మే 24, ప్రభాతవార్తః

కర్నూలు నగరపాలక సంస్థలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజాఫిర్యాదుల పరిష్కారవేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమం సోమవారం ఉదయం 9.30 గంటలకే స్థానిక ఎస్బీఐ ఎంప్లాయీస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో నిర్వహిస్తున్నట్లు కమిషనర్ చల్లా ఓబులేసు ఆదివారం తెలిపారు. వేసవి కాలాన్ని దృష్టిలో వుంచుకొని ఇకపై ఈకార్యక్రమం ఉదయం 9.30 గంటలకు ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. కార్యక్రమానికి నగరపాలక చెందిన అన్ని విభాగాల అధికారులు హాజరవుతారని కాలనీల్లో మౌలిక వసతులు, రహదారులు, డ్రైనేజీ, వీధి వెలుగులు, పరిశుభ్రత వంటి సమస్యలను ప్రజలు లిఖీతపూర్వకంగా సమర్పించవచ్చున్నారు. ప్రతి ఫిర్యాదు పురోగతిని పౌరులు స్వయంగా హెచ్టీటీపిఎస్.//.మీకోసం.ఏపీ.జిఓవి.ఇన్ వెబ్సైట్ ద్వారా తెలుసుకోవచ్చని కమిషనర్ తెలిపారు.

నేడు ప్రజా పిర్యాదుల సమస్యలకు పరిస్కారం

నంద్యాల, మే 24,ప్రభాతవార్తప్రతినిధి :

నంద్యాట పట్టణంలోని కలెక్టరేట్లోని పిజిఆర్యస్హాల్లో నేడు గ్రీవెన్సు కార్యక్రమము నిర్వహిస్తున్నట్లు కలెక్టరు రాజకుమారి ఒక ప్రకటలో తెలిపారు.వేసవిదృశ్య ఈకార్యక్రమము ఉదయం 9.30నుండి మద్యహ్నాం 1గంట వరకు మాత్రమే నిర్వహించడము జరుగుతుందని అమె చెప్పారు. ఈకార్యక్రమము జిల్లా కేంద్రములోనే కాకుండా అన్ని డివిజన్,. నియోజకవర్గ, మండల కేంద్రాల్లో నిర్వహించడము జరుగుతుందని అమె చెప్పారు. మీరు వ్యయ ప్రయాసలకు ఓర్చి ఇక్కడికిరావడము కంటే మీ మండలాల పరిదిలో మీ సమస్యలను వివరిస్తు అర్జి ఇచ్చిన దానిని అక్కడ అన్లైన్ చేస్తే తాను ఇక్కడి నుండి చూస్తానని దానికి పరిస్కార మార్గం చూపిస్తామని కలెక్టరు చెప్పారు.

అక్రమ కేసులు ఎత్తివేయాలి

: ఎస్వీ మోహన్ రెడ్డి

కర్నూలు అర్బన్ మే 24 ప్రభాతవార్త :

మాజీ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ నాగేశ్వర్ రావు సహా ప్రతిపక్ష నేతలు, జర్నలిస్టులు, సోషల్ మీడియా కార్యకర్తలపై నమోదు చేసిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు జిల్లా అధ్యక్షుడు ఎస్వీ మోహన్ రెడ్డి డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించిన వారిపై కేసులు నమోదు చేయడం దారుణమన్నారు. జర్నలిస్టులు కొమ్మినేని శ్రీనివాసరావు, ధనుంజయ్ రెడ్డి, వైఎస్ఆర్సీపి నేతలు శ్యామల, కారుమూరి వెంకటరెడ్డి తదితరులపై కేసులు నమోదు చేశారని విమర్శించారు. ప్రతిపక్ష నేతలపై "రెడ్ బుక్ రాజ్యాంగం" అమలు చేస్తూ, పోలీసులను అడ్డుపెట్టుకొని బ్రిటిష్ పాలన కొనసాగిస్తున్నారని ఆరోపించారు. నీట్ పేపర్ లీక్ అంశంపై ప్రశ్నించిన యువకుడిపై కూడా కేసు నమోదు చేశారని, ప్రభుత్వ హామీలు అమలు చేయాలని డిమాండ్ చేసిన వారిని లక్ష్యంగా చేసుకుంటున్నారని అన్నారు. శ్రీశైలం సీ ప్లేన్ హామీని చంద్రబాబు ప్రభుత్వం అమలు చేయలేదని, వెంటనే సీ ప్లేన్ ప్రాజెక్టును పూర్తి చేయాలని ఆయన ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

నేటి నుంచి టెన్త్ సప్లిమెంటరీ

: పరీక్షలు పకడ్బందీ ఏర్పాట్లు చేసిన విద్యాశాఖ

కర్నూలు, మే 24, ప్రభాతవార్త :

కర్నూలు జిల్లాలో నిర్వహించనున్న ఎస్ఎస్సీ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ మరియు ఏపీఓఎస్ఎస్ పబ్లిక్ పరీక్షలు – మే 2026ను ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని శాఖల సమన్వయంతో విస్తృత ఏర్పాట్లు చేసినట్లు జిల్లా విద్యాశాఖాధికారి తెలిపారు. ఎస్ఎస్సీ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలు మే 25 నుంచి జూన్ 4 వరకు నిర్వహించబడతాయి. పరీక్షలు ప్రతిరోజూ ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు జరుగుతాయి. జిల్లాలో మొత్తం 11,563 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. ఇందుకోసం 54 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్షల నిర్వహణ కోసం 54 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 54 మంది డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు, 480 మంది ఇన్విజిలేటర్లను నియమించారు. అదనంగా మూడు ఫ్లయింగ్ స్క్వాడ్లను ఏర్పాటు చేశారు. పరీక్షలకు సంబంధించిన కంట్రోల్ రూమ్ను కూడా ఏర్పాటు చేసి 9000822394, 8639353678 నంబర్లను అందుబాటులో ఉంచారు. ఏపీఓఎస్ఎస్ పబ్లిక్ పరీక్షలలో భాగంగా ఎస్ఎస్సీ మరియు ఇంటర్మీడియట్ థియరీ పరీక్షలు మే 25 నుంచి జూన్ 1 వరకు నిర్వహించబడతాయి. పరీక్షలు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు జరుగుతాయి. ఏపీఓఎస్ఎస్ పరీక్షలకు ఎస్ఎస్సీ విభాగంలో 899 మంది, ఇంటర్మీడియట్ థియరీ విభాగంలో 633 మంది అభ్యర్థులు హాజరుకానున్నారు. ఇందుకోసం ఎస్ఎస్సీకి 9 కేంద్రాలు, ఇంటర్మీడియట్కు 4 కేంద్రాలు ఏర్పాటు చేసి మొత్తం 13 పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించనున్నారు. పరీక్షా కేంద్రాలను నో మొబైల్ జోన్లుగా ప్రకటించినట్లు అధికారులు తెలిపారు. ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి ఉండదని స్పష్టం చేశారు. ఎండల తీవ్రత దృష్ట్యా అన్ని కేంద్రాల్లో మెడికల్ ఎయిడ్, ఏఎన్ఎం సిబ్బందిని అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు.

వర్షం..వర్షం..

- పొంగిన మురుగు కాలువలు..జలమయమైన లోతట్టు ప్రాంతాలు..
-పలు గ్రామాలకు రాకపోకలకు అంతరాయం..
నీటమునిగిన వంటలు..

కోసిగి, మే24, ప్రభాతవార్త :

కోసిగి మండలంలో అనుకోని విధంగా వరుణదేవుడు ఓ మోస్తారుగా వర్షం కురువడంతో గ్రామంలోనికి వర్షపు నీరు చేరుకుని పూర్తి స్థాయిలో లోతట్టు ప్రాంతాలన్ని జలమయమై ఇళ్లలోకి వర్షపు నీరు చేరాయి. శనివారం అర్ధరాత్రి నుండి ఎడతెరపి లేకుండా కురిసిన వానకు వాగులు ఉప్పెనలా పొంగాయి. కోసిగిలోని పలు కాలనీలలో వర్షపునీరు పొంగి రాకపోకలకు అంతరాయం కలిగింది. ముఖ్యంగా పలుచోట్ల చెట్లు కూలిపోవడం, విద్యుత్ స్థంబాలు నేల కూలడంతో విద్యుత్కు అంతరాయం కలిగింది..దీంతో స్పందిచిన విద్యుత్ అధికారులు వెంటనే మరమ్మత్తుల చేపట్టారు.. అలాగే రోడ్లకు

అడ్డంగా పడిపోయిన చెట ్లను పోలీసు సిబ్బంది వాటిని తొలగించి రాకపోకలకు అంతరాయం కలుగకుండా చూసారు. ఇందులో భాగంగా చింతకుంట 6, బెళగల్, దుద్ది, చిర్తనకల్,వందగల్లు, కందుకూరు, గ్రామాల్లో 12 విద్యుత్ స్థంబాలు కూలిపోగా, అగసనూరు, పలె ్లపాడు, దేవరబెట్ట, సజ్జలగుడ్డం గ్రామాల పొలాల్లో విద్యుత్ స్థంబాలు కూలిపోగా అక్కడ అంతరాయం ఏర్పడింది..ఇక ఆదోనికి వెళ్లే మార్గంలో పెద్ద వేపచెట్టు రోడ్డుకు అడ్డంగాపడిపోవడంతోరాకపోకలు స్థంచాయి..అలాగే జుమ్మలదిన్నె ప్రాంతంలో పలుచెట్లు కూలిపోగా పోలీసు సిబ్బంది వాటిని తొలగించారు.. కోసిగి గ్రామంలోని పలు మురికి కాలువలు పొంగి రోడ్లపైకి మురుగు నీరుతో రోడ్లన్ని జలమయమయ్యాయి..

మహానాడు విజయవంతం చేద్దాం : మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు.

ఆదోని మే 24 ప్రభాతవార్త :

27 28వ తేదీల్లో నిర్వహించిన తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు అన్నారు. ఆదివారం ఆయన నివాసం నందు పార్టీ నాయకులు కార్యకర్తల దిశనిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 27 28 తేదీలలో క్లస్టర్ లెవెల్ లో భాగంగా వర్చువల్ గా నిర్వహించనున్న మహానాడు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించే దిశగా ఆదోని నియోజకవర్గం లోని 10 క్లస్టర్లకు సంబంధించి ఏర్పాట్లపై సమగ్రంగా చర్చించారు. క్లస్టర్ వారిగా కార్యక్రమాలు ఎక్కడ నిర్వహించాలని కార్యకర్తలు సమన్వయం ఎలా ఉండాలి అనే అంశాలపై నాయకులతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. అలాగే పార్టీ నాయకులు కార్యకర్తలు దిశ నిర్దేశం చేస్తూ మహానాడు కార్యక్రమం విజయవంతంగా చేయాలని పిలుపునిచ్చారు భారీ సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొని



అవకాశము ఉన్నందున సభ ప్రాంగణ పార్కింగ్ తాగునీరు వసతి తదితరు ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకుడు ఉమాపతి నాయుడు భూపాల్ చౌదరి అలాగే ముఖ్య నాయకులు క్లస్టర్ యూనిట్ పూర్తి ఇంచార్జ్ కార్యకర్తలు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు

ఓటర్ పైన.. అవగాహన సదస్సు

పత్తికొండ మే 24 ప్రభాతవార్త :

జూన్15 నుంచి జులై 14 వరకు పత్తికొండ నియోజకవర్గంలో నిర్వహించనున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఇంటింటి సర్వేలో వైస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున పనిచేస్తున్న బూత్ లెవల్ ఏజెంట్లు అప్రమత్తంగా, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆదివారం స్థానిక కన్యకా పరమేశ్వర కళ్యాణ మండపంలో సమావేశం నిర్వహించారు పత్తికొండ నియోజకవర్గ స్థాయి శిక్షణ కారం నాగరాజు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నాయకులు, కార్యకర్తలకు ఎన్నికల కమిషన్ చేపడుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల కమిషన్ ప్రతి సంవత్సరం ఓటర్ల నమోదు, మార్పులు, తొలగింపుల ప్రక్రియను నిర్వహిస్తోందన్నారు. అయితే 20 సంవత్సరాలకు ఒకసారి చేపడుతున్న ఈ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ అత్యంత కీలకమైందని పేర్కొన్నారు. ఈ ప్రక్రియలో అర్హులైన ప్రతి ఒక్కరి పేర్లు ఓటరు జాబితాలో నమోదు కావాలని, అనర్హుల పేర్ల తొలగింపుపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఎన్నికల కమిషన్ గుర్తించిన పత్తికొండ నియోజకవర్గంలోని 257 మంది తీలితిలు గ్రామ స్థాయి నాయకులు, బీఎల్ఓలతో సమన్వయం చేసుకుంటూ నెల రోజుల పాటు ఇంటింటికీ తిరిగి ఓటరు వివరాలను పరిశీలించాలని సూచించారు. పార్టీ శ్రేణులు ప్రతి కుటుంబాన్ని కలుసుకొని ప్రజలకు సరైన సమాచారం అందిస్తూ, ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీపీ నారాయణ దాస్ మాజీ ఎంపీపీ నాగరత్నమ్మ పల్లె ప్రతాపరెడ్డి శ్రీరంగడు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కమిటీ నాయకులు, జిల్లా కమిటీ నాయకులు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, బీఎల్ఓలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

లింగ నిర్ధారణ చేస్తే.. చట్టపరమైన కేసులు తప్పవు

: ఆడపిల్ల పుడితే ఇంటికే మహాలక్ష్మితో సమానం
: ఆత్మకూరు రెవెన్యూ డివిజనల్ అధికారి వెంకట శివ

ఆత్మకూరు మే 24 ప్రభాతవా

రెవెన్యూ డివిజనల్ పరిధిలో ప్రభుత్వ ప్రైవేటు వైద్యశాలలో లింగ నిర్ధారణ కేసులు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోక తప్పదని ఆత్మకూరు రెవెన్యూ డివిజనల్ అధికారి వెంకట శివ తెలిపారు రెవెన్యూ కార్యాలయంలో నిర్వహించిన కమిటీ సమావేశానికి ఆత్మకూరు పబ్లిక్ ప్రాసిక్యూటర్ బాబు రాజేంద్రప్రసాద్ ప్రభుత్వ సామాజిక వైద్యశాల సూపర్డెంట్ డాక్టర్ రాయుడు తో కలిసి పలు అంశాలను సమావేశంలో చర్చించారు ఈ సందర్భంగా ఆత్మకూరు రెవెన్యూ డివిజనల్ అధికారి వెంకట శివ మాట్లాడుతూ క్షేత స్థాయిలో ప్రజలకు ప్రవేటు ప్రభుత్వ హాస్పిటల్లో చట్టం పట్ల అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. చట్టం ఉల్లంగించి లింగ నిర్ధారణ చేస్తూ పట్టుబడితే ఆ హాస్పిటల్స్ ను సీజ్ చేసి శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ఈ సమావేశ్లో సూపరెండెంట్ డా. రాయుడు మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యశాలలో ప్రతి నెల 9వ తేదిన హస్పిటల్ కు వచ్చే బాలింతలకు , గర్భిణీస్త్రీలకు స్కానింగ్ నిర్వహించి చట్టాలపై కరపత్రాల ద్వారా , మీడియా ద్వారా ప్రచారం, అవగాహన కల్పిస్తున్నామని అన్నారు ఆత్మకూరు అసిస్టెంట్ పబ్లిక్ ప్రాజిక్యూటర్ ఎం . బాబు రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ప్రభుత్వ విద్యాసంసలు, ప్రైవేటు విద్యాసంస్థలు, అంగన్ వాడి సిబ్బందికి శిక్షణలో కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు లింగ నిర్ధారణ పై అవగాహన కల్పించే విధంగా ముందుండాలని వివరించారు అనంతరం మెరీబా స్వచ్ఛంద సంస్థ కన్సినర్ జల్పికర్ అహ్మద్ మాట్లాడుతూ ఆడపిల్ల ఇంట్లో పుడితే మహాలక్ష్మి తో సమానం అని వివరించారు బ్రూణ హత్యలు, బాలికలపై జరుగుతున్న దాడులు తో పాటు ఇతర వాటిని కట్టుదిట్టంగా బాలికలకు భద్రత కల్పించే విధంగా అధికార యంత్రాంగం పనిచేస్తూ చట్టాలపై అవగాహన కల్పించే విధంగా స్వచ్ఛంద సేవా సంస్థకులు ప్రత్యేక చొరవ తీసుకుంటామని వివరించారు నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ ప్రైవేటు హాస్పిటల్లో లింగ నిర్ధారణ కేసులు చేపడితే వెంటనే వైద్య అధికారుల లైసెన్సును రద్దు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని ఆత్మకూరు రెవెన్యూ డివిజనల్ అధికారి వెంకట శివ తెలియజేశారు

పొన్నకల్లు బాధిత రైతు కుటుంబాలను పరామర్శించిన బిజెపి నేతలు

గూడూరు,మే 24, ప్రభాతవార్త ఃి

గూడూరు మండలం పొన్నకల్లు గ్రామంలో జరిగిన అగ్ని ప్రమాద బాధిత రైతు కుటుంబాలను ఆదివారం ఆదోని శాసన సభ్యులు డాక్టర్ పార్థ సారధితో పాటు జిల్లా బిజెపి నేతలు పరామర్శించారు. గ్రామంలో గుర్తు తెలియని వ్యక్తుల ప్రమేయంతో పశుగ్రాసంకు నిప్పుపెట్టి రైతులకు ఇబ్బందులు కల్గించిన వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని నేతలు డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్శనలో బిజెపి నాయకులు వెల్పుల గోపాల్,కురువ వెంకటేష్తో పాటు తదితరులు ఉన్నారు.

కందాల రాముడుకు రూ.20లక్షలు ఎక్స్గ్రేసియా చెల్లించాలి

నందికొట్కూరు,మే 24,ప్రభాతవార్త:

పిడుగుపడి మృతి చెందిన కందాల రాముడు కుటుంబానికి ప్రభుత్వం రూ.20 లక్షలు ఎక్స్గ్రేషియా చెల్లించాలని సిపిఐ(ఎం.ఎల్) లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి పిక్కిలి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. నందికొట్కూరు పట్టణం వడ్డెపేటకు చెందిన కందాల రాముడు శనివారం సాయంత్రం పగిడ్యాల మండలం సంకిరేణిపల్లె గ్రామంలో గొర్రెలు మేపుతుండగా ఉరుములతో కూడిన భారీ వర్షానికి అకస్మాత్తుగా అతని సమీపంలో పిడుగుపడడంతో అతను అక్కడిక్కడే మృతిచెందినట్లు ఆయన తెలిపారు. ఇంటికి పెద్ద దిక్కు కోల్పోయిన ఆ కుటుంబానికి ప్రభుత్వం వెంటనే ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. ఆదివారం మృతదేహాన్ని సంధర్శించి నివాళీలు అర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ టౌన్ కార్యదర్శి ఎం.రామకృష్ణ, వడ్డే రాజు, స్వాములు, రమాదేవి, చరిత తదితరులు పాల్గొన్నారు.

టిడిపి నేత కుటుంబాన్ని పరామర్శించిన బీసీ ఇందిరా రెడ్డి

బనగానపల్లె మే 24 ప్రభాతవార్త:

బనగానపల్లె మండలంలోని సాధుకొట్టం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు సంగు శ్రీనివాస రెడ్డి అనారోగ్య కారణాలతో మృతి చెందిన విషయం తెలుసుకున్న రాష్ట్ర రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సతీమణి బీసీ ఇందిరా రెడ్డి శనివారం వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుడి కుటుంబ సభ్యులకు ఆమె ప్రగాఢ సానుభూతి తెలియజేసి, ధైర్యంగా ఉండాలని ఓదార్పు పలికారు. ఆమె వెంట సంగు శంకేశ్వర రెడ్డి, బండి మోశేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్సీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ సెక్రటరీగా నియామకం..

కర్నూలు అర్బన్ మే 24 ప్రభాతవార్త :

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ సెక్రటరీగా నియమితులైన సందర్భంగా ఎరుకల రాజు, వైఎస్ఆర్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి మరియు యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాటసాని శివ నరసింహారెడ్డి లను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూలమాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. తమపై నమ్మకం ఉంచి పార్టీ కీలక బాధ్యతలు అప్పగించినందుకు పార్టీ అధిష్టానానికి ధన్యవాదాలు తెలియజేసారు. పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ కర్నూలు జిల్లా జనరల్ సెక్రటరీ అక్కిమి హనుమంత రెడ్డి 41వ వార్డు ఇంచార్జీ గంగులు వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.